TGTEL/25/A2394

# ప్రజాక్షేత్రం

— ప్రతి క్షణం.. ప్రజల పక్షం —

సంపుటి: 03 | సంచిక: 92 | హైదరాబాద్ | సోమవారం 21-09-2026 | పేజీలు: 08



2

## ఖైరతాబాద్‌లో కాంగ్రెస్‌కు రాజకీయ నిమజ్జనం

- కేంద్రమంత్రి బండిసంజయ్‌ వ్యాఖ్య
- కాంగ్రెస్‌కు పోటీ చేసే సత్తా లేదంటూ ఎద్దేవా
- దానంనాగేందర్ వ్యాఖ్యలపై స్పందన
- 'వినాయకుడితో పోల్చుకోవడం సరికాదు'
- నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్ష
- కాంగ్రెస్ ఫాంహౌస్ పర్యటన ఓ జోక్



2

## రాహుల్ మిమిక్రీపై ఫడ్నవీస్ సెటైర్లు

- ఇండోర్ 'ఛాత్రోంకీ గూంజ్'లో వివాదాస్పద ఘటన
- మోదీని అనుకరించిన కమెడియన్ పుల్కిత్ మణి
- రాహుల్ సమక్షంలో మిమిక్రీపై బీజేపీ అభ్యంతరం
- స్టాండ్‌అప్ కమెడియన్‌గా మారితే ఉద్యోగమంటూ ఫడణవీస్
- కాంగ్రెస్‌ను నిరుద్యోగ పార్టీగా మార్చారంటూ ఎద్దేవా
- రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ నేతల విమర్శలు
- మిమిక్రీపై కాంగ్రెస్ నేత రషీద్ అల్వీ సమర్థన
- సాధారణ మిమిక్రీలో తప్పేమీ లేదన్న కాంగ్రెస్ నేత



2

## బీఎండబ్ల్యూ కారు బోల్తా.. ముగ్గురు మృతి

- కోస్టల్ రోడ్ బ్రిడ్జ్ పై నుంచి జారిపడ్డ కారు
- తెల్లవారుజామున ముంబయిలో ఘోర ప్రమాదం
- మెరైన్ డ్రైవ్ నుంచి హాజీ అలీ వైపు ప్రయాణం
- ప్రమాద సమయంలో కారులో నలుగురు
- అతివేగమే కారణమా? పోలీసుల దర్యాప్తు

## ధరణి పేరుతో పేద రైతులకు తీవ్ర అన్యాయం



2

- ధరణితో పేద రైతులు నష్టపోయారన్న ఈటల
- కాస్తు, అనుభవదారి కాలమ్స్ తొలగింపుపై అభ్యంతరం
- పాత భూ రికార్డులు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని వ్యాఖ్య
- భూ భారతి నేపథ్యంలో మళ్లీ తెరపైకి భూ హక్కుల అంశం



## వర్ధమాన దేశాలపై నిందలేస్తారా?

- ప్రధాని నరేంద్ర మోదీ మండిపాటు
- అభివృద్ధి చెందిన దేశాల తలసరి ఉద్గారాలు ఆరు రెట్లు ఎక్కువ
- వాతావరణ మార్పులపై భారత్ వాదన
- పారిస్ లక్ష్యాల సాధనలో భారత్ ముందంజ
- వర్ధమాన దేశాలపై నిందలకు వ్యతిరేకత
- ప్రపంచ వేదికలపై భారత్ స్పష్టమైన వైఖరి
- అభివృద్ధి–పర్యావరణ సమతుల్యతపై సీజేఐ
- పర్యావరణ న్యాయంపై సుప్రీంకోర్టు దృష్టి
- యువత ఉపాధికి స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు
- రూ.లక్ష కోట్ల ఉపాధి ప్రోత్సాహక పథకాలు
- రోజ్‌గార్ మేళాలో 51 వేలకుపైగా నియామకాలు

**ఢిల్లీ, (ప్రజాక్షేత్రం):**

వాతావరణ మార్పులకు వర్ధమాన దేశాలనే బాధ్యులుగా చూపడం అసమంజసమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. భారత్‌తో పోలిస్తే అభివృద్ధి చెందిన దేశాల తలసరి కర్బన ఉద్గారాలు ఆరు రెట్లు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. ప్రపంచ తలసరి కర్బన ఉద్గారాల్లో భారత్ వాటా చాలా స్వల్పమని చెప్పారు. పర్యావరణం, వాతావరణ మార్పులపై దిల్లీలో జరుగుతున్న రెండ్రోజుల అంతర్జాతీయ సదస్సును శనివారం మోదీ

మిగతా 2 లో..

## వారం రోజులు భారీ వర్షాలు

- 24 జిల్లాలకు ఎల్లో అలర్ట్
- నేటి నుంచి భారీ నుంచి అతిభారీ వర్షాలు
- గంటకు 40–50 కి.మీ. వేగంతో ఈదురుగాలులు
- ఉరుములు, మెరుపులతో వర్షాలు
- అల్పపీడనం మరింత బలపడే అవకాశం
- 21న వాయుగుండంగా మారే సూచనలు
- 22న తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం
- 23న ఒడిశా–ఏపీ తీరాలకు చేరువగా అల్పపీడనం
- 20 నుంచి 25 వరకు ఏపీ, తెలంగాణలో వర్షాలు
- పలు జిల్లాలకు ప్రత్యేక హెచ్చరికలు



**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

తెలంగాణలో నేటి నుంచి వారం రోజుల పాటు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం క్రమంగా బలపడే అవకాశం ఉందని తెలిపింది. దీని ప్రభావంతో రాష్ట్రంలోని 24 జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా గంటకు 40-50 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వెల్లడించింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

**24 జిల్లాలకు ఎల్లో అలెర్ట్**

జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ

మిగతా 2 లో..

## వ్యవస్థ విద్యార్థుల ప్రశ్నలకు భయపడుతోంది

- లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్
- 'అంధ భక్తుల'పై రాహుల్ విమర్శలు
- విద్యార్థుల్లో కుతూహలం, ప్రేమ, అణకువ
- దేశ భవిష్యత్తు యువతేనన్న కాంగ్రెస్ నేత
- అదానీ, అంబానీ, జై షాపై ప్రస్తావన
- 10 లక్షల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ
- లక్ష పాఠశాలలు మూతపడ్డాయన్న ఆరోపణ
- విద్యా బడ్జెట్‌పై రాహుల్ విమర్శలు
- మోదీ, షా, భాగవత్‌పై ఆరోపణలు
- ఇండోర్‌లో విద్యార్థులతో రాహుల్ భేటీ

**ఢిల్లీ, (ప్రజాక్షేత్రం):**

దేశంలోని వ్యవస్థ విద్యార్థులు ప్రశ్నించడం కోరుకోవడం లేదని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. ప్రశ్నించే విద్యార్థులకంటే 'అంధ భక్తులను' వ్యవస్థ కోరుకుంటోందని వ్యాఖ్యానించారు. దేశంలో ద్వేషాన్ని తరిమికొట్టే శక్తి విద్యార్థులకు ఉందని పేర్కొన్నారు. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో శనివారం నిర్వహించిన 'ఛాత్రోం కీ గూంజ్' కార్యక్రమంలో విద్యార్థులతో రాహుల్ సమావేశమయ్యారు.

ఏ దేశానికైనా యువతే భవిష్యత్తు అని రాహుల్ అన్నారు. విద్యార్థులు కుతూహలం, ప్రేమ, అణకువ, సహనం, నిజాయతీతో ఉంటారని పేర్కొన్నారు. వ్యవస్థపై ప్రశ్నలు సంధిస్తున్న విద్యార్థులను కొందరు వ్యతిరేకిస్తున్నారని ఆరోపించారు. అదానీ, అంబానీ, జై షా సహా వ్యవస్థ గురించి విద్యార్థులు ప్రశ్నిస్తున్నారని చెప్పారు.

ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భాగవత్, పారిశ్రామికవేత్తలు ముకేశ్ అంబానీ, గౌతమ్ అదానీలపై రాహుల్ ఆరోపణలు చేశారు. దేశంలోని రాజకీయాలు, వ్యాపారం, న్యాయవ్యవస్థ, అధికార యంత్రాంగం, విద్య,

మిగతా 2లో..



## కాంగ్రెస్ పాలనతో ఎవరికీ లాభం లేదు

- మహిళలకు రూ.2,500 హామీపై ప్రశ్న
- 2 లక్షల ఉద్యోగాల హామీపై నిలదీత
- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై విమర్శ
- సాధారణ యువతకు ఉద్యోగాలు లేవన్న ఆరోపణ
- రేవంత్ కుటుంబం, సన్నిహితులకే ఉద్యోగాలంటూ వ్యాఖ్య
- కాంగ్రెస్ పాలనలో ఒక్క కాల్వా తవ్వలేదని ఆరోపణ
- భూకబ్జాలపై మాట్లాడితే దాడులంటూ ఆగ్రహం
- ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో విచారణకు సవాల్
- రాష్ట్ర నిధుల కోసం దిల్లీలో పోరాడాలని సూచన
- మోతకొండూరులో హరీశ్‌రావు విమర్శలు

**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

కాంగ్రెస్ పాలనతో ప్రజలకు ఎలాంటి లాభం చేకూరలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయడం లేదని ఆరోపించారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోతకొండూరులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని..

మిగతా 2లో..



## నిజాం ఆస్తుల కంటే కేసీఆర్ ఆస్తులే ఎక్కువ

- అంత భూమి ఎక్కడి నుంచి వచ్చింది
- కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్న
- అజీజ్‌నగర్‌లో కాంగ్రెస్ ప్రజాప్రతినిధుల పర్యటన
- మూడోరోజు కొనసాగిన క్షేత్రస్థాయి పరిశీలన
- కేటీఆర్ ఆస్తులపై చామల ప్రశ్నలు
- హరీశ్‌రావు ఫామ్‌హౌస్‌పైనా ఆరోపణలు

**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

మాజీ సీఎం కేసీఆర్ కుటుంబానికి ఉన్న ఆస్తులు నిజాం ఆస్తుల కంటే ఎక్కువని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. ఆ ఆస్తులు ఎలా వచ్చాయో చెప్పాలని డిమాండ్ చేశారు. మూడోరోజు క్షేత్రస్థాయి భూముల పరిశీలనలో భాగంగా అజీజ్‌నగర్‌లో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు పర్యటించారు. ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలో ఈ పర్యటన జరిగింది. అనంతరం చామల మీడియాతో మాట్లాడారు.

**ఆస్తులపై చామల ప్రశ్నలు**

ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలనే ఉద్దేశంతోనే భూముల పరిశీలన చేపట్టినట్లు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. 2009లో కేటీఆర్‌కు

మిగతా 2 లో..



## కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకోవాలి..

- కేటీఆర్ వ్యాఖ్యలపై కోమటిరెడ్డి తీవ్ర ఆగ్రహం
- ఫామ్‌హౌస్‌లు, భూములపై సంచలన ఆరోపణలు
- డ్రగ్స్ దందాపైనా మంత్రి కీలక వ్యాఖ్యలు
- ఉపఎన్నికలకు భయపడేది లేదన్న కోమటిరెడ్డి

**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వాకిటి శ్రీహరి పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. నియోజకవర్గ పరిధిలోని పలు ప్రధాన రహదారులు, వంతెనల నిర్మాణాలకు సంబంధించి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన

మిగతా 2లో..



## వ్యవస్థ విద్యార్థుల ప్రశ్నలకు భయపడుతోంది

మొదటిపేజీ తరువాయి

వ్యవస్థ విద్యార్థుల ప్రశ్నలకు భయపడుతోంది

మీడియా తదితర రంగాలు 'వ్యవస్థ' ప్రభావంలో ఉన్నాయని ఆయన ఆరోపించారు. విద్యా రంగంపై కూడా రాహుల్ మాట్లాడారు. దేశంలో 10 లక్షల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, గత పదేళ్లలో సుమారు లక్ష పాఠశాలలు మూతపడ్డాయని ఆయన పేర్కొన్నారు. 2014లో విద్యకు బడ్జెట్‌లో 4.6 శాతం కేటాయిస్తే ప్రస్తుతం 2.6 శాతానికి తగ్గిందని ఆరోపించారు. ఈ గణాంకాలను రాహుల్ తన ప్రసంగంలో ప్రస్తావించినట్లు పలు వార్తా సంస్థలు పేర్కొన్నాయి.

విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా కార్యక్రమంలో ప్రస్తావించారు. ఉద్యోగ నియామకాల్లో జాప్యం, పరీక్షల్లో అవకతవకలు, ఖాళీ పోస్టులు, హాస్టళ్ల కొరత తదితర అంశాలను విద్యార్థులు రాహుల్ దృష్టికి తీసుకెళ్లారు. విద్య ప్రతి విద్యార్థి హక్కు అని, అది ప్రభుత్వాలు అందించాల్సిన బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. :

ఇదిలా ఉండగా, రాహుల్ ఆరోపణలపై మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్‌యాదవ్ స్పందించారు. విద్య, విద్యార్థుల అంశాలపై మాట్లాడేటప్పుడు రాహుల్ వాస్తవాలు, గణాంకాలను ప్రస్తావించాల్సిందని అన్నారు.

## కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకోవాలి..

మొదటిపేజీ తరువాయి

బహిరంగ సభలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రసంగిస్తూ, బిఆర్‌ఎస్ నాయకులు, ముఖ్యంగా కేటీఆర్ వ్యాఖ్యలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

**ఫామ్‌హౌస్‌లు, డ్రగ్స్ దందాపై తీవ్ర ఆరోపణలు**

కేటీఆర్ నోరు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని, లేకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని మంత్రి కోమటిరెడ్డి హెచ్చరించారు. ప్రజల సొమ్మును దోచుకుని వందల ఎకరాల్లో ఫామ్‌హౌస్‌లు కడితే చూస్తూ ఊరుకోవాలా అని ప్రశ్నించారు. అసైన్డ్ భూములు, లావుణి పట్టా భూములతోపాటు 111 జీవో పరిధిలోని స్థలాల్లో డ్రగ్స్ దందా సాగిస్తుంటే ఊరుకునే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. అక్రమంగా కొల్లగొట్టిన ప్రభుత్వ భూములను తిరిగి రికవరీ చేసి తీరాలని స్పష్టం చేశారు. గతంలో ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్ తీసుకుంటూ కేటీఆర్ బావమరిది పట్టుబడిన ఉదంతాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు.

**పశువుల్లా కొనుగోలు చేశారు.. ఉపఎన్నికలకు భయం లేదు!**

తాను ఆరుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించినప్పటికీ తనకు ఎలాంటి ఫామ్‌హౌస్ లేదని మంత్రి తెలిపారు. గతంలో కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు 13 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను సంతలో పశువుల్లా కొనుగోలు చేశారని మండిపడ్డారు. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితిని అడ్డం పెట్టుకుని బిఆర్‌ఎస్ నాయకులు నీచ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉపఎన్నికలు అంటే ఎలాంటి భయం లేదని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతామని స్పష్టం చేశారు.

## వర్ధమాన దేశాలపై నిందలేస్తారా?

మొదటిపేజీ తరువాయి

ప్రారంభించారు. పారిస్ ఒప్పందం నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువుకంటే ముందే చేరుకున్న ఏకైక జీ20 దేశం భారత్ అని వివరించారు.

**ప్రపంచ వేదికలపై భారత్ వాదన**

వాతావరణ మార్పుల అంశంపై భారత్ తన వాదనను ప్రపంచ వేదికలపై గట్టిగా వినిపిస్తోందని మోదీ అన్నారు. తలసరి కర్బన ఉద్గారాల్లో భారత్ వాటా చారిత్రకంగా చాలా తక్కువగా ఉందని పేర్కొన్నారు. అయినప్పటికీ వాతావరణ మార్పులకు వర్ధమాన దేశాలదే బాధ్యత అన్నట్లుగా నిందించడం సరికాదని స్పష్టం చేశారు. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన "ది ఫ్యూచర్ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్ అండ్ క్లైమేట్ డైనమిక్స్" అంతర్జాతీయ సదస్సు ప్రారంభోత్సవంలో. ఈ సదస్సును జాతీయ హరిత ట్రైబ్యునల్ నిర్వహించింది. మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని కొత్తగా నియమితులైన యువతను ఉద్దేశించి ప్రసంగించారు

**పారిస్ లక్ష్యాల్లో ముందంజ**

వాతావరణ మార్పుల నియంత్రణలో అంతర్జాతీయ ఒప్పందాలకు భారత్ కట్టుబడి ఉందని మోదీ తెలిపారు. పారిస్ ఒప్పందం నిర్దేశించిన లక్ష్యాలను గడువుకు ముందే సాధించిన ఏకైక జీ20 దేశం భారత్ అని చెప్పారు. అభివృద్ధి చెందుతున్న దేశాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వాతావరణ విధానాలు ఉండాల్సిన అవసరాన్ని ఆయన ప్రస్తావించారు.

**అభివృద్ధి–పర్యావరణ సమతుల్యత**

అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ రెండూ సామరస్యంగా ముందుకు సాగాలని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. ఈ రెండింటి మధ్య సమతుల్యత ఎలా సాధించాలనేదే ప్రస్తుతం న్యాయస్థానాల ముందున్న ప్రశ్నగా పేర్కొన్నారు. పర్యావరణ న్యాయాన్ని కాపాడేందుకు సుప్రీంకోర్టు మర్రిచెట్టులా నిలుస్తోందని వ్యాఖ్యానించారు.

**యువతకు ఉపాధిపై దృష్టి**

యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెంచేందుకు ప్రభుత్వం అన్ని విధాలా ప్రయత్నిస్తోందని మోదీ చెప్పారు. వివిధ దేశాలతో కుదుర్చుకుంటున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు ఇందుకు దోహదం చేస్తాయని తెలిపారు. నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలతో యువతకు మరిన్ని అవకాశాలు లభిస్తాయని వివరించారు.

**రూ.లక్ష కోట్ల ప్రోత్సాహకాలు**

రూ.లక్ష కోట్ల ఉపాధి ప్రోత్సాహక పథకాల ద్వారా 2 కోట్ల మంది యువతీయువకులు సంఘటిత కార్మికశక్తిలోకి రానున్నారని మోదీ తెలిపారు. ఉద్యోగాల కల్పనతోపాటు యువత నైపుణ్యాలను పెంచడంపై ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పారు.

**51 వేలకుపైగా నియామకాలు**

దేశవ్యాప్తంగా 45 ప్రాంతాల్లో శనివారం 20వ రోజ్‌గార్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా 51 వేలకుపైగా నియామక పత్రాలను పంపిణీ చేశారు. నియామక పత్రాలు అందుకున్న వారిని ఉద్దేశించి మోదీ వర్చువల్‌గా ప్రసంగించారు. ఉద్యోగ అవకాశాలను పెంచేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు.

## ఖైరతాబాద్‌లో కాంగ్రెస్‌కు రాజకీయ నిమజ్జనం

- కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్య
- కాంగ్రెస్‌కు పోటీ చేసే సత్తా లేదంటూ ఎద్దేవా
- దానం నాగేందర్ వ్యాఖ్యలపై స్పందన
- 'వినాయకుడితో పోల్చుకోవడం సరికాదు'
- నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్ష
- కాంగ్రెస్ ఫాంహౌస్ పర్యటన ఓ జోక్
- ప్రైవేటు భూముల్లోకి వెళ్లే అధికారం ఎక్కడిదని ప్రశ్న
- కరీంనగర్‌లో మీడియాతో బండి సంజయ్ వ్యాఖ్యలు




ఖైరతాబాద్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కు రాజకీయ నిమజ్జనం తప్పదని కేంద్ర మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ కుమార్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ తమకు పోటీ కాదని, ఉప ఎన్నికను ఎదుర్కొనే సత్తా ఆ పార్టీకి లేదని వ్యాఖ్యానించారు. ఆదివారం కరీంనగర్‌లో పర్యటించిన బండి సంజయ్ పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.

ఖైరతాబాద్ ఉప ఎన్నిక నేపథ్యంలో కాంగ్రెస్‌పై బండి సంజయ్ విమర్శలు చేశారు. దానం నాగేందర్ తనను తాను వినాయకుడితో పోల్చుకోవడం సరికాదని అన్నారు. వినాయకుడిని చివర్లో నిమజ్జనం చేస్తారనే విషయం దానం నాగేందర్‌కు తెలియదా? అని ప్రశ్నించారు. అదే సమయంలో దానం నాగేందర్ నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు.

ఖైరతాబాద్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌ను ఎదుర్కొనేందుకు బీజేపీ సిద్ధంగా ఉందని బండి సంజయ్ అన్నారు. కాంగ్రెస్ తమకు పోటీనే కాదని వ్యాఖ్యానించారు. ఉప ఎన్నికను ఎదుర్కొనే సత్తా కాంగ్రెస్‌కు లేదని విమర్శించారు.

కాంగ్రెస్ నేతలు చేపట్టిన ఫాంహౌస్ పర్యటనలపైనా బండి సంజయ్ స్పందించారు. కాంగ్రెస్ నేతల ఫాంహౌస్ సందర్శన ఓ జోక్‌లా ఉందని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. కేసీఆర్ కుటుంబానికి చెందిన ఫాంహౌస్‌లు ఏమైనా పర్యాటక కేంద్రాలా? అని ప్రశ్నించారు.

ప్రైవేటు భూముల్లోకి వెళ్లేందుకు కాంగ్రెస్ నేతలకు అధికారం ఎక్కడిదని బండి సంజయ్ నిలదీశారు. రాజకీయ విమర్శలు, ఫాంహౌస్ పర్యటనలపై అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

# వారం రోజులు భారీ వర్షాలు

మొదటిపేజీ తరువాయి

అయింది. మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలు కూడా అప్రమత్తత జాబితాలో ఉన్నాయి. రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలకు హెచ్చరికలు జారీ చేశారు. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలకు కూడా ఎల్లో అలెర్ట్ ఇచ్చారు.

**సోమవారం భారీ వర్షా లు**

సోమవారం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట జిల్లాల్లో వర్షాలు పడే సూచనలు ఉన్నాయని పేర్కొన్నారు. రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్‌మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లోనూ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లోనూ వర్ష ప్రభావం ఉండనుందని తెలిపారు.

**అల్పపీడనం బలోపేతం**

ప్రస్తుతం ఉత్తర అండమాన్ సముద్రం, దానికి ఆనుకుని ఉన్న తూర్పు మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతోంది. ఇది పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ మరింత బలపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. సెప్టెంబర్ 21న వాయుగుండంగా మారే సూచనలు ఉన్నాయని వెల్లడించింది. 22న తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉందని పేర్కొంది.

**ఏపీ, తెలంగాణపై ప్రభావం**

సెప్టెంబర్ 23 ఉదయం నాటికి అల్పపీడనం దక్షిణ ఒడిశా-ఉత్తర ఆంధ్రప్రదేశ్ తీరాలకు సమీపంలోని పశ్చిమ మధ్య, వాయువ్య బంగాళాఖాతానికి చేరుకునే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో సెప్టెంబర్ 20 నుంచి 25 వరకు తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.



## రాహుల్ మిమిక్రీపై ఫడ్నవీస్ సెటైర్లు

- ఇండోర్ 'ఛాత్రోంకీ గూంజ్'లో వివాదాస్పద ఘటన
- మోదీని అనుకరించిన కమెడియన్ పుల్కిత్ మణి
- రాహుల్ సమక్షంలో మిమిక్రీపై బీజేపీ అభ్యంతరం
- స్టాండ్‌అప్ కమెడియన్‌గా మారితే ఉద్యోగమంటూ ఫడణవీస్
- కాంగ్రెస్‌ను నిరుద్యోగ పార్టీగా మార్చారంటూ ఎద్దేవా
- రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ నేతల విమర్శలు
- మిమిక్రీపై కాంగ్రెస్ నేత రషీద్ అల్వీ సమర్థన
- సాధారణ మిమిక్రీలో తప్పేమీ లేదన్న కాంగ్రెస్ నేత
- ఇండోర్ వేదికగా మొదలైన రాజకీయ వివాదం
- మిమిక్రీపై అధికార, విపక్ష నేతల భిన్న వాదనలు



ఢిల్లీ, (ప్రజాక్షేత్రం):

ఇండోర్‌లో జరిగిన 'ఛాత్రోంకీ గూంజ్' కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీని అనుకరిస్తూ జరిగిన మిమిక్రీపై రాజకీయ వివాదం చెలరేగింది. ఈ ఘటనపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ స్పందించారు. రాహుల్ గాంధీ స్టాండ్‌అప్ కమెడియన్‌గా మారితే మంచి ఉపాధి లభిస్తుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీని ఇప్పటికే నిరుద్యోగంగా మార్చేశారని వ్యాఖ్యానించారు. ముంబయిలో ఆదివారం మీడియాతో మాట్లాడిన ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

**ఇండోర్‌లో ఏం జరిగింది?**

మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో సెప్టెంబర్ 19న 'ఛాత్రోంకీ గూంజ్' కార్యక్రమం జరిగింది. విద్యార్థులు, యువతతో రాహుల్ గాంధీ నిర్వహించిన ఈ కార్యక్రమంలో కమెడియన్ పుల్కిత్ మణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రధాని మోదీ హావభావాలు, మాట్లాడే తీరును అనుకరించారు. రాహుల్ గాంధీ వేదికపై ఉండగా ఈ ప్రదర్శన జరగడంతో వివాదం మొదలైంది.

**ఫడణవీస్ వ్యాఖ్యలు**

ముంబయిలో మీడియాతో మాట్లాడిన ఫడణవీస్.. రాహుల్ గాంధీకి రాజకీయాల్లో మిగిలిన ఏకైక పని ఇదేనంటూ వ్యాఖ్యానించారు. స్టాండ్‌అప్ కమెడియన్‌గా మిమిక్రీ చేస్తే మంచి ఉద్యోగం లభిస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీని ఇప్పటికే నిరుద్యోగంగా మార్చేశారని ఎద్దేవా చేశారు.

**బీజేపీ నేతల విమర్శలు**

మిమిక్రీ ఘటనపై బీజేపీ నేతలు రాహుల్ గాంధీపై విమర్శలు చేశారు. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు కూడా స్పందించారు. కాంగ్రెస్ కార్యక్రమంలో ప్రధాని మోదీని అనుకరించడం, దానిపై రాహుల్ స్పందించిన తీరును బీజేపీ నేతలు తప్పుబట్టారు. ఈ ప్రదర్శన ప్రధాని మోదీతోపాటు ఆయన తల్లిని అవమానించేలా ఉందని కొందరు బీజేపీ నేతలు ఆరోపించారు.

**కాంగ్రెస్ నుంచి సమర్థన**

కాంగ్రెస్ నేత రషీద్ అల్వీ రాహుల్ గాంధీకి మద్దతుగా మాట్లాడారు. అది సాధారణ మిమిక్రీ మాత్రమేనని, అందులో అభ్యంతరకరమైనది ఏమీ లేదని అన్నారు. కార్యక్రమంలో మహిళలు, ప్రజలు నవ్వుకున్నారని పేర్కొన్నారు. మిమిక్రీని రాజకీయ వివాదంగా మార్చడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు.

**విద్యార్థుల సమస్యలపై కార్యక్రమం**

'ఛాత్రోంకీ గూంజ్' కార్యక్రమంలో విద్యార్థుల సమస్యలు, విద్య, ఉద్యోగాలు, పోటీ పరీక్షలు తదితర అంశాలపై రాహుల్ గాంధీ మాట్లాడారు. దేశంలోని విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై తమ అభిప్రాయాలను వెల్లడించే వేదికగా ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ నిర్వహించింది.

## ధరణి పేరుతో పేద రైతులకు తీవ్ర అన్యాయం

- ధరణితో పేద రైతులు నష్టపోయారన్న ఈటల
- కాస్తు, అనుభవదారి కాలమ్స్ తొలగింపుపై అభ్యంతరం
- పాత భూ రికార్డులు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని వ్యాఖ్య
- భూ భారతి నేపథ్యంలో మళ్లీ తెరపైకి భూ హక్కుల అంశం

హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):

తెలంగాణలో గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ వల్ల పేద రైతులు తీవ్రంగా నష్టపోయారని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు. ఎన్టీవీతో మాట్లాడిన ఆయన.. ధరణి పోర్టల్ తీసుకొచ్చిన సమయంలో భూ రికార్డుల నిర్వహణ మరింత సులభతరం అవుతుందని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కూడా ప్రయోజనం కలుగుతుందని ప్రభుత్వం చెప్పిందని గుర్తుచేశారు. అయితే ఆచరణలో మాత్రం అనేక మంది పేద రైతులు తమ భూములకు సంబంధించిన హక్కులు, రికార్డుల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆయన పేర్కొన్నారు.

ధరణి పోర్టల్‌లో భూమిపై ఎవరు హక్కుదారులో, ఎవరు ఆ భూమిని సాగు చేస్తున్నారో తెలియజేసే 'కాస్తు', 'అనుభవదారి' కాలమ్స్‌ను తొలగించడం వల్ల అసలైన సాగుదారులకు సమస్యలు ఏర్పడ్డాయని ఈటల రాజేందర్ అన్నారు. తరతరాలుగా ఒకే భూమిని సాగు చేసుకుంటున్న పేద రైతుల వద్ద సరైన సేల్ డీడ్లు లేకపోవడంతో ఇప్పుడు తమ హక్కులను నిరూపించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన వివరించారు. రికార్డుల్లో మార్పులు రావడం, పాత వివరాలు అందుబాటులో లేకపోవడం వంటి కారణాలతో అనేక కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని ఆరోపించారు.

దొరల వద్ద ఎట్టి చాకిరీ చేసిన కుటుంబాలు, వారి నుంచి తక్కువ ధరకు భూములను కొనుగోలు చేసి ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్న వారు కూడా ఇప్పుడు సమస్యలను ఎదుర్కొంటున్నారని ఈటల తెలిపారు. తాము సాగు చేస్తున్న భూమిపై పూర్తి స్థాయి హక్కు ఉన్నప్పటికీ, దానికి సంబంధించిన పత్రాలు లేకపోవడం వల్ల పేద రైతులు తమ భూములను కాపాడుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. మరోవైపు దేవాలయ భూముల విషయంలోనూ అక్రమాలు జరిగాయని, కొందరు వాటిని కబ్జా చేశారని ఈటల ఆరోపించారు.

ధరణి విధానం అమల్లోకి వచ్చిన సమయంలోనే ప్రజలకు ఎదురయ్యే సమస్యలపై తాను ఆందోళన వ్యక్తం చేశానని ఈటల రాజేందర్ తెలిపారు. తాను మంత్రిగా ఉన్న సమయంలోనే ఈ విధానం వల్ల పేద రైతులకు నష్టం జరిగే అవకాశం ఉందని భావించానని చెప్పారు. భూమి అనేది పేద రైతులకు కేవలం ఆస్తి మాత్రమే కాదని, తరతరాలుగా వారి జీవనాధారంగా కొనసాగుతున్న భూమిపై రికార్డుల సమస్యలు తలెత్తితే వారి కుటుంబాలే తీవ్రంగా ప్రభావితమవుతాయని ఆయన పేర్కొన్నారు.

ధరణి పోర్టల్ స్థానంలో ప్రస్తుతం భూ భారతి వ్యవస్థ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో రాష్ట్రంలో భూ సమస్యలు మరోసారి చర్చకు వస్తున్నాయి. ధరణి కారణంగా ఏర్పడిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు ఇప్పటికే వెల్లడించింది. ఈ క్రమంలో పేద రైతుల భూ హక్కులు, పాత రెవెన్యూ రికార్డులు, సాగుదారుల వివరాలు వంటి అంశాలపై ఈటల రాజేందర్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## కాంగ్రెస్ పాలనతో ఎవరికీ లాభం లేదు

మొదటిపేజీ తరువాయి

ఇప్పటివరకు ఎవరికైనా ఆ మొత్తం అందించారా? అని ప్రశ్నించారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని.. ఆ హామీ ఏమైందని నిలదీశారు. ఉద్యోగాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి అంశాలపై హరీశ్‌రావు గతంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు.

రేవంత్‌రెడ్డికి, ఆయన కుటుంబ సభ్యులు, సన్నిహితులకు ఉద్యోగాలు వచ్చాయి తప్ప సాధారణ యువతకు ఎలాంటి ప్రయోజనం కలగలేదని హరీశ్‌రావు ఆరోపించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను కూడా ప్రభుత్వం నిలిపివేసిందని విమర్శించారు. విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల అంశంపై హరీశ్‌రావు ఇటీవల కూడా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క కాల్వ కూడా తవ్వలేదని హరీశ్‌రావు ఆరోపించారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు దెబ్బతిన్నాయని విమర్శించారు. ప్రభుత్వ హామీల అమలుపై బీఆర్‌ఎస్ ఇప్పటికే చార్జిషీట్ విడుదల చేసి పలు అంశాలను ప్రస్తావించిన విషయం తెలిసిందే.

కాంగ్రెస్ నేతలు చేస్తున్న భూకబ్జాలపై మాట్లాడినందుకే తమపై దాడులు చేశారని హరీశ్‌రావు ఆరోపించారు. తమ ఆస్తులు, కాంగ్రెస్ నేతల ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమా? అని సవాల్ చేశారు. ఆరోపణలపై న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం బీఆర్‌ఎస్ ఎంపీలు ఢిల్లీలో పోరాడాలని హరీశ్‌రావు సూచించారు. కేవలం యాత్రలు చేయడం వల్ల ప్రయోజనం ఉండదని, రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని అన్నారు. కాంగ్రెస్ నేతలు చేపడుతున్న యాత్రలను ఉద్దేశిస్తూ.. "మీ యాత్రలు రేవంత్‌రెడ్డి ఇంటికి చేయండి" అని వ్యాఖ్యానించారు.




## నిజాం ఆస్తుల కంటే కేసీఆర్ ఆస్తులే ఎక్కువ

మొదటిపేజీ తరువాయి

లేని ఆస్తులు ఇప్పుడు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఉద్యమ సమయంలో హరీశ్‌రావుకు లేని ఫామ్‌హౌస్ ఇప్పుడు ఎలా వచ్చిందని నిలదీశారు.

**అసైన్డ్ భూములపై ఆరోపణలు**

కేసీఆర్ ఫామ్‌హౌస్ పక్కన ఉన్న 300 ఎకరాల అసైన్డ్ భూములనూ చామల ప్రస్తావించారు. ఆ భూములను దళితులకు ఎందుకు పంచలేదని ప్రశ్నించారు. ఆ భూమిని కబ్జా చేసేందుకు కేసీఆర్ ప్రయత్నించారని ఆరోపించారు.

**క్షేత్రస్థాయి పరిశీలన**

అజీజ్‌నగర్‌లో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు భూములను పరిశీలించారు. ప్రజలకు వాస్తవ పరిస్థితులను వివరించేందుకే ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. భూములకు సంబంధించిన అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నామని వెల్లడించారు.

## బీఎండబ్ల్యూ కారు బోల్తా.. ముగ్గురు మృతి

- కోస్టల్ రోడ్ బ్రిడ్జ్ పై నుంచి జారిపడ్డ కారు
- తెల్లవారుజామున ముంబయిలో ఘోర ప్రమాదం
- మెరైన్ డ్రైవ్ నుంచి హాజీ అలీ వైపు ప్రయాణం
- ప్రమాద సమయంలో కారులో నలుగురు
- అతివేగమే కారణమా? పోలీసుల దర్యాప్తు

ముంబయి, (ప్రజాక్షేత్రం):

ముంబయిలోని కోస్టల్ రోడ్ బ్రిడ్జిపై ఆదివారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగింది. మెరైన్ డ్రైవ్ నుంచి హాజీ అలీ వైపు వెళ్తున్న బీఎండబ్ల్యూ కారు అదుపుతప్పి వంతెనపై నుంచి కిందపడింది. ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో ఒకరిని షన్యా గజ్జల్ (21)గా గుర్తించారు. కారు మితిమీరిన వేగంతో ప్రయాణిస్తున్న సమయంలో అదుపు తప్పినట్లు సమాచారం. వంతెనపై అదుపు కోల్పోయిన కారు కింద పడటంతో తీవ్రంగా ధ్వంసమైంది. ప్రమాద తీవ్రతకు కారులో ఉన్న ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు.

**ముగ్గురి మృతి**

ప్రమాదం జరిగిన వెంటనే సమాచారం అందుకున్న అధికారులు ఘటనాస్థలికి చేరుకున్నారు. కారులో ఉన్న ముగ్గురూ అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. మృతుల్లో షన్యా గజ్జల్ ఉన్నట్లు పోలీసులు నిర్ధారించారు. ఈ ప్రమాదంలో మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. అతడిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. ఘటనకు సంబంధించిన వివరాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# గుంతల రోడ్లతో ప్రజల అవస్థలు

- చినుకు పడితే రోడ్డుపై నడవాలంటే ప్రయాణికులకు రైతులకు ఇబ్బందులు
- రోడ్డుపై నడవాలంటే నరకయాతన పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు

**రాయపోల్ సెప్టెంబర్ 20(ప్రజాక్షేత్రం):**

ప్రధాన రహదారులు, అంతర్గత రోడ్లు గుంతల మయంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్లపై ఏర్పడిన భారీ గుంతలు వాహనదారులకు నిత్య నరకయాతనగా మారాయి. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు గుంతలను తప్పించుకునే క్రమంలో ప్రమాదాల బారిన పడే పరిస్థితి నెలకొంది.సిద్ధిపేట జిల్లా రాయపోల్ మండలంలోని కొత్తపల్లి, రాంసాగర్, గొల్లపల్లి, రామారం, చౌదరిపాలేం, తిమ్మక్కపల్లి నుంచి లింగా పూర్ తదితర గ్రామాల్లో రోడ్లు పరిస్థితి దాయనియంగా ఉంది ఇటీవల కురుస్తున్న వర్షాలకు రోడ్ల పరిస్థితి మరింత అధ్వానంగా మారింది. గుంతల్లో వర్షపు నీరు నిలిచిపోవడంతో వాటి లోతు తెలియక వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. పలుచోట్ల రోడ్డు పూర్తిగా దెబ్బతినడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. నిత్యం ఈ మార్గాల్లో ప్రయాణించే ప్రజలు సమయం, ఇంధనం వృథా చేసుకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాలకు నిలయంగా.. గుంతలు తప్పించుకునేందుకు వాహనదారులు ఒక్కసారిగా రోడ్డు పక్కకు మళ్లడం, ఎదురుగా వచ్చే వాహనాలను తప్పించుకునే ప్రయత్నం చేయడంతో ప్రమాదాల ముప్పు పెరుగుతోంది. రాత్రి వేళల్లో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోంది. సరైన వీధి దీపాలు లేకపోవడం, గుంతలు నీటితో నిండిపోవడం వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



పట్టించుకోని అధికారులు
రోడ్ల దుస్థితిపై స్థానికులు పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా శాశ్వత పరిష్కారం కనిపించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. తాత్కాలికంగా గుంతల్లో మట్టి, కంకర పోసినా వర్షాలకు అవి కొట్టుకుపోతున్నాయని చెబుతున్నారు. దీంతో సమస్య మళ్లీ మొదటికొస్తోందని వాపోతున్నారు. శాశ్వత పరిష్కారం చూపాలి గుంతలను వెంటనే పూడ్చడంతోపాటు దెబ్బతిన్న రోడ్లను పూర్తిస్థాయిలో పునర్నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.





## టీఆర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎదురుదాడి

- పాలమూరు అభివృద్ధిపై ఇప్పుడు ప్రేమ ఒలకబోస్తున్నారు
- విద్యుత్, సాగునీటి అంశాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపణ

**వనపర్తి,సెప్టెంబరు 20 (ప్రజాక్షేత్రం):**


బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పాలమూరు ఉమ్మడి జిల్లా పర్యటన సందర్భంగా చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా స్పందించారు.
ఆదివారం పెబ్బేరులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కేటీఆర్ వ్యాఖ్యలను ఖండిస్తూ పలు విమర్శలు చేశారు. పాలమూరు ప్రాంతంపై కేటీఆర్‌కు ఇప్పుడు ఎక్కడ లేని ప్రేమ పుట్టుకొచ్చిందని ఎద్దేవా చేశారు.

**రైతుల పేరుతో రాజకీయాలు తగవు**
కేటీఆర్ పర్యటన సందర్భంగా రైతుల సమస్యలను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకోవడం సరికాదని కాంగ్రెస్ నాయకులు అన్నారు. గుమ్మడం ప్రాంతంలో విద్యుత్ సరఫరాపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు వాస్తవాలకు విరుద్ధంగా ఉన్నాయని ఆరోపించారు. రైతుల పేరుతో ఆందోళన నిర్వహిస్తామని ప్రకటించి, తగిన సంఖ్యలో రైతులు రాకపోవడంతో ఇతరులను తీసుకొచ్చి విద్యుత్ కార్యాలయాన్ని సందర్శించి తప్పుడు ప్రచారం చేశారని విమర్శించారు.

**ప్రాజెక్టులపై తప్పుడు లెక్కలంటూ ఆరోపణ**
ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల్లో నీటి నిల్వలపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ నాయకులు తప్పుబట్టారు. జూరాల ప్రాజెక్టు నీటి సామర్థ్యంపై కూడా ఆయన తప్పుడు వివరాలు చెబుతూ ప్రజలను, రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. సాగునీటి అంశాలపై వాస్తవాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత రాజకీయ నాయకులపై ఉందని పేర్కొన్నారు.

**అసెంబ్లీకి హాజరై సమస్యలపై మాట్లాడాలి**
ప్రతిపక్షంలో ఉన్న నాయకులు అసెంబ్లీ సమావేశాలకు హాజరై ప్రజా సమస్యలను ప్రస్తావించాలని కాంగ్రెస్ నాయకులు సూచించారు. సభకు హాజరుకాకుండా ప్రభుత్వంపై విమర్శలు చేయడం సమంజసం కాదన్నారు. రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.

**వ్యక్తిగత విమర్శలు**
కొల్లాపూర్‌లో మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి తండ్రి అంత్యక్రియలకు హాజరై తిరుగు ప్రయాణంలో పెబ్బేరుకు వచ్చి రాజకీయ విమర్శలు చేయడం సరికాదని కాంగ్రెస్ నాయకులు అన్నారు. కేటీఆర్ ఫామ్‌హౌస్ చుట్టూ ఉన్న భూములకు సంబంధించిన వ్యవహారాలపై త్వరలోనే లెక్కలు తేలుతాయని వ్యాఖ్యానించారు. సామాన్య ప్రజలను మోసం చేసే ప్రయత్నాలను సహించబోమని హెచ్చరించారు.
కేటీఆర్ పెబ్బేరుకు వచ్చిన సమయంలో వర్షం కురవడాన్ని బీఆర్ఎస్ కార్యకర్తలు రాజకీయ ప్రచారానికి ఉపయోగించుకోవడాన్ని కాంగ్రెస్ నాయకులు ఎద్దేవా చేశారు. వర్షాలను రాజకీయాలకు ముడిపెట్టడం సరికాదన్నారు.
సమావేశంలో మున్సిపల్ ఛైర్మన్ శ్రీనివాస్ గౌడ్,పార్టీ మండల అధ్యక్షుడు రాంరెడ్డి,పట్టణ అధ్యక్షుడు దయాకర్‌రెడ్డి, మాలపల్లి సర్పంచి అశోక్, మార్కెట్‌యార్డు వైస్ ఛైర్మన్ విజయవర్ధన్‌రెడ్డి,నాయకులు రంజిత్‌కుమార్,సురేందర్‌గౌడ్, వెంకటేష్ సాగర్,యుగంధర్‌రెడ్డి, నరేందర్,శ్రీహరి, విష్ణు,రాములు, రాజు,ఉత్తమ్ తదితరులు పాల్గొన్నారు.





## ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాన్ని ప్రారంభించిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

**నవాబుపేట్,సెప్టెంబర్ 20 (ప్రజాక్షేత్రం):**

నవాబుపేట్ పేదల సొంతింటి కలని సహకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని చేవెళ్ల ఎమ్మెల్యే కాల యాదయ్య అన్నారు
నవాబుపేట్ మండలంలోని నాగిరెడ్డి పల్లి గ్రామంలో స్వరూప మహేందర్ ఇందిరమ్మ ఇండ్లు పూర్తి కావడంతో నిర్వహించిన గృహప్రవేశంలో ఈ కార్యక్రమానికి ఆయన హాజరై నూతన గృహాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు సొంతింటి ఇంటి కళ సహకారం అవుతుందన్నారు ఇల్లు నిర్మాణం పూర్తి కావడంతో లబ్ధిదారులు నూతన గృహప్రవేశంలోకి అడుగుపెట్టడం ఎంతో సంతోషకరమైన విషయమని ఆయన అన్నారు గ్రామం లో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణి



చేశారు పేదల సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుంది అని అయన అన్నారు.ఈ కార్యక్రమం లొ అధికారులు ,నాయకులు గ్రామస్తులు,యువత తదితరులు పాల్గొన్నారు.



## వినాయకుడి లడ్డును రూ. 67000/కు కైవసం చేసుకున్న నర్కూడ గ్రామానికి చెందిన నవీన్ యాదవ్

**శంషాబాద్,సెప్టెంబర్20 (ప్రజాక్షేత్రం)**

వినాయక చవితి నవరాత్రులలో బాగంగా శంషాబాద్ మండలం నర్కూడ శ్రీనివాస కాలనీలో వినాయక లడ్డూ వేలం పాటని ర్వహించిన దానికి పోటాపోటీగా భక్తులు పోటీలో పాల్గొన్నారు.ఈ వేలం పాటలో నర్కూడ గ్రామానికి చెంది నవీన్ యాదవ్ పవిత్రమైన వినాయకుని లడ్డు 67000/ వేల రూపాయలకు వేలం పాటలో పాల్గొని లడ్డు దక్కించుకున్నారు.అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు వారిని శాలువాతో ఘనంగా సత్కరించి,అభినందనలు తెలిపారు.





## కురుమూర్తి క్షేత్ర అభివృద్ధికి మహర్దశ,- జూలై నాటికి ఎలివేటెడ్ కారిడార్ పూర్తి.

- రూ.110 కోట్లతో ప్రతిష్ఠాత్మక నిర్మాణం.
- పనులు వేగవంతం చేయాలని ఆర్అండ్‌బీ అధికారులకు మంత్రి కోమటిరెడ్డి ఆదేశం

**చిన్నచింతకుంట,సెప్టెంబర్ 20 (ప్రజాక్షేత్రం):**

చిన్న చింతకుంట మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశ్రీశ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోంది. కురుమూర్తి క్షేత్రానికి వచ్చే భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు రూ.110 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న ఎలివేటెడ్ కారిడార్‌తో కూడిన ఘాట్ రోడ్ పనులు వేగంగా కొనసాగుతున్నాయి.
నిర్మాణ పనుల పురోగతిని ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి,దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆర్అండ్‌బీ అధికారులను పనుల పురోగతి,ఇప్పటివరకు పూర్తయిన పనులు,మిగిలిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.
పనుల్లో మరింత వేగం పెంచి నిర్ణీత గడువు లోగా నిర్మాణాన్ని పూర్తి చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులను ఆదేశించారు. నిర్మాణ నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా పనులను వేగవంతం చేయాలని సూచించారు.

**జూలై నాటికి భక్తులకు అందుబాటులోకి**
అనంతరం మంత్రులు,ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే జూలై నాటికి ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు, భక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎలివేటెడ్ కారిడార్ పూర్తయితే కురుమూర్తి స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా క్షేత్రానికి వెళ్లే ఘాట్ రోడ్ మార్గంలో రవాణా సౌకర్యాలు మెరుగుపడి, భక్తుల ప్రయాణానికి సౌలభ్యం కలుగుతుందని తెలిపారు.

**రూ.110 కోట్ల మంజూరుకు సీఎంకు, మంత్రికి కృతజ్ఞతలు**
ఈ సందర్భంగా ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ కురుమూర్తి స్వామి క్షేత్ర అభివృద్ధి, భక్తుల సౌకర్యార్థం ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి రూ.110 కోట్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
కురుమూర్తి స్వామి క్షేత్రానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తుంటారని, వారి రాకపోకలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం పూర్తయితే భక్తులకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు కురుమూర్తి క్షేత్రం, పరిసర ప్రాంతాల అభివృద్ధికి ఇది కీలకంగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.
కురుమూర్తి క్షేత్రాన్ని మరింత అభివృద్ధి చేసి భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ గ్రామాల సర్పంచులు,ప్రజా ప్రతినిధులు, అధికారులు ,మహిళలు కార్యకర్తలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అరుణోదయ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

- కార్యక్రమంలో పాల్గొన్న మొయినాబాద్ సీఐ మల్లికార్జున రెడ్డి

**మొయినాబాద్ సెప్టెంబర్ 20(ప్రజాక్షేత్రం):**

మొయినాబాద్ మున్సిపాలిటీలోని అజిత్ నగర్ గ్రామంలో అరుణోదయ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మన సీఐ మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ అన్నదాన ప్రభువు పట్లోల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. యువత సేవా కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనడం ద్వారా సామాజిక సమాజానికి మంచి సందేశం వెళ్తుందన్నారు.వినాయకుని మండపంలో డీజేలు పెట్టకూడదని అసాంఘిక కార్యక్రమాలకు ఎవరైనా పాల్పడితే వెంటనే పోలీస్ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ యూత్ సభ్యులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఉచిత ఎస్ఐ, కానిస్టేబుల్ పరీక్షకు విశేష స్పందన

- సుమారు 400 మంది అభ్యర్థుల హాజరు..
- పోటీ పరీక్షలపై అవగాహన కల్పించడమే లక్ష్యం

**వనపర్తి,సెప్టెంబరు 20 (ప్రజాక్షేత్రం):**

నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల దిశగా మార్గనిర్దేశం చేయడంతో పాటు, పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీయాలనే లక్ష్యంతో నిర్వహించిన ఉచిత ఎస్ఐ, కానిస్టేబుల్ ప్రవేశ పరీక్షకు విశేష స్పందన లభించింది. పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పి. మధుకర్ స్వామి ఆధ్వర్యంలో ఆదివారం వనపర్తిలోని రేడియంట్ హైస్కూల్, తిరుమల హిల్స్ ఆవరణలో పరీక్ష నిర్వహించారు.
జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు 400 మంది అభ్యర్థులు హాజరై ఉత్సాహంగా పరీక్ష రాశారు.

**అభ్యర్థులకు ప్రోత్సాహం**
పరీక్షా కేంద్రాన్ని పెద్దమందడి ఎస్ఐ జలంధర్‌రెడ్డి సందర్శించి అభ్యర్థులను అభినందించారు. పోలీసు ఉద్యోగాల కోసం పోటీ పడుతున్న యువత లక్ష్యాన్ని నిర్దేశించుకుని ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని సూచించారు. ప్రస్తుత పోటీ పరిస్థితుల్లో సాధారణ పరిజ్ఞానం, సమకాలీన అంశాలు, ప్రాథమిక అంశాలపై పట్టు పెంచుకోవడంతో పాటు రోజువారీగా సాధన చేయడం ద్వారా పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. ఉద్యోగ సాధనకు పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర సాధన ఎంతో అవసరమని పేర్కొన్నారు.

**యువతకు ఉపయోగపడేలా కార్యక్రమాలు**
పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు అవసరమైన అవగాహన, మార్గనిర్దేశం అందించేందుకు పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల యువతకు సైతం పోటీ పరీక్షలపై అవగాహన కల్పించి, వారికి అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాలపై మార్గనిర్దేశం చేయడమే తమ లక్ష్యమన్నారు. భవిష్యత్తులో మరిన్ని ప్రాంతాల్లో ఇలాంటి ఉచిత పరీక్షలు, అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తామని ఫౌండేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ గద్దె భాస్కర్ తెలిపారు. కార్యక్రమంలో సాహితీ కళావేదిక అధ్యక్షులు పలుస శంకర్‌గౌడ్, పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ గద్దె భాస్కర్, డా. గద్దె ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉప్పరి తిరుమలేష్,శైలజ,బాలా సుబ్రహ్మణ్యం,వెంకటేష్, మల్లేష్,రాహుల్, భాను,రజిత తదితరులు పరీక్ష నిర్వహణకు సహకరించారు.




## పేదల అండగా మాజీ సర్పంచ్

**నంద్యాల,సెప్టెంబర్ 20(ప్రజాక్షేత్రం):**

నంద్యాల జిల్లాపాములపాడు మండలంలోని ,వేంపెంట గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన షేక్ జమిలాబి (70)పార్థివ దేహానికి మాజీ సర్పంచ్ టేకూరి రామసుబ్బమ్మ పూల మాల వేసి,నివాళులు అర్పించి ఆమె కుటుంబానికి 5000/ రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ధైర్యంగా ఉండాలని ఆ కుటుంబానికి టేకూరి రామసుబ్బమ్మ భరోసా ఇచ్చారు. ఈ విషయం తెలుసుకొని సింగపూర్ దేశం నుండి డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు ఆమె కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బోన పల్లె సత్యరాజు, మాజీ ఎంపీటీసీ శివకుమార్, ముద్దపాటి ప్రసాద్,రత్నాకర్, జీవన్న,బోనాల భాస్కర్, సుబ్బారావు,దార కిరణ్, సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.





## రాయలసీమ హక్కుల కోసం అలుపెరుగని పోరాటం బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి

**నంద్యాల,సెప్టెంబర్ 20 (ప్రజాక్షేత్రం):**

రాయలసీమ అభివృద్ధి, ప్రజల హక్కుల కోసం అహర్నిశలు కృషి చేస్తూ,రాయలసీమ ప్రజల సంక్షేమం కోసం తన గళాన్ని నిరంతరం వినిపిస్తున్న మాజీ ఎమ్మెల్యే,రాయలసీమ ఉద్యమకారుడు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు వెల్లువెత్తాయి.

ఈ సందర్భంగా జిల్లా టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యుడు & తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు కురువ రమేష్, శ్రీ వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ షాప్ యజమాని కురువ నాగరాజుతో కలిసి రాయలసీమ పులి & మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి నివాసానికి వెళ్లి ఆత్మీయంగా కలుసుకుని పుష్పగుచ్ఛం అందజేసి, హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా టెలికం అడ్వైజర్ కమిటీ మెంబర్ & టిడిపి యువ నాయకుడు కురువ రమేష్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి రాయలసీమ ప్రాంతం అభివృద్ధి చెందాలని,ఈ ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలని,ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ఎన్నో ఏళ్లుగా ప్రజా సమస్యలపై తన స్వరాన్ని వినిపిస్తున్నారని పేర్కొన్నారు.

రాయలసీమ అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న కృషి, ప్రజా సమస్యలపై ఆయన చూపుతున్న చొరవ స్ఫూర్తిదాయకమని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి కి సంపూర్ణ ఆయురారోగ్యాలు కలగాలని, భవిష్యత్తులోనూ ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని టెలికాం అడ్వైజరీ కమిటీ మెంబర్ & టిడిపి యువ నాయకుడు కురువ రమేష్, కురువ నాగరాజు ఆకాంక్షించారు.

ఈ జన్మదిన వేడుక సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో అభిమానులు, శ్రేయోభిలాషులు కూడా ఉన్నారు.

## ఊటుపల్లిలో సీసీ రోడ్డు నిర్మించాలి

- **గ్రామ ప్రజలకు ప్రత్యామ్నాయ మార్గం కల్పించాలని వినతి**

**నిజామాబాద్ జిల్లా,సెప్టెంబరు 20(ప్రజాక్షేత్రం):**




నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గంలో బోధన్ మండలంలోని ఊటుపల్లి గ్రామంలో జయసుధ ఇంటి నుంచి ప్రభుత్వ పాఠశాల వరకు సీసీ రోడ్డు నిర్మించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.ఈ మార్గంలో సీసీ రోడ్డు నిర్మిస్తే గ్రామానికి మరో ప్రత్యామ్నాయ మార్గం అందుబాటులోకి వస్తుందని,గ్రామంలో ఏదైనా కార్యక్రమం లేదా ఇతర కారణాలతో ప్రధాన రహదారిపై రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడినప్పుడు బైపాస్ మార్గంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ విషయంపై గ్రామ సర్పంచ్‌కు వినతిపత్రం అందజేసినట్లు గ్రామ మాజీ గ్రామపంచాయతీ కోఆప్షన్ సభ్యుడు సంతోష్ కుమార్ తెలిపారు. గతంలో ఈ రోడ్డు నిర్మాణానికి సంబంధించి కొన్ని వివాదాలు, సున్నితమైన అంశాలు ఉన్నప్పటికీ, ప్రస్తుతం వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు.ప్రజల రాకపోకలకు ఉపయోగకరంగా ఉండే ఈ మార్గంలో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని సర్పంచ్‌ను కోరినట్లు తెలిపారు. ముఖ్యంగా గ్రామపంచాయతీ ఖాతాలో అందుబాటులో ఉన్న రాష్ట్ర ఆర్థిక సంఘం ఎస్ ఎఫ్ సి నిధులను వినియోగించి రహదారిని సీసీ రోడ్డుగా అభివృద్ధి చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

రోడ్డు నిర్మాణం పూర్తయితే గ్రామంలోని అంతర్గత రహదారులపై రాకపోకల ఒత్తిడి తగ్గడంతో పాటు, అత్యవసర సమయాల్లో మరో మార్గం అందుబాటులో ఉంటుందని గ్రామస్తులు పేర్కొన్నారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు,గ్రామపంచాయతీ పాలకవర్గం స్పందించి సీసీ రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

## రెండవ వార్డులో డ్రైనేజీ వ్యవస్థ పొంగి పోర్లు తుండడంతో అధికారులతో సంప్రదించి హై ప్రెజర్ క్లీనింగ్ మిషన్ తో శుభ్రం

- **నర్కూడ రెండవ వార్డ్ సభ్యులు**
- **కనకమామిడి విష్ణు ముదిరాజ్**

**శంషాబాద్,సెప్టెంబర్ 20 (ప్రజాక్షేత్రం):**

గత కొంతకాలంగా నర్కూడ గ్రామంలో రెండవ వార్డులో డ్రైనేజి వ్యవస్థ పొంగి పోర్లు తుండడంతో అధికారులతో సంప్రదించి హై ప్రెజర్ క్లీనింగ్ మిషన్ తో శుభ్రం చేపించడం జరిగిందని నర్కూడ రెండవ వార్డ్ సభ్యులు కనకమామిడి విష్ణు ముదిరాజ్ తెలిపారు.కార్యక్రమంలో పర్వతం వినోద్,కుమార్ గౌడ్,గణేష్,ప్రభు,శ్రీనివాస్ గౌడ్ తదితరలు పాల్గొన్నారు.




## పదవ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలో నార్సింగికి చెందిన అక్క చెల్లెలు జల్లి అన్విక,జల్లి ఆకృతి బంగారు పతకాలు కైవసం.

**శంషాబాద్,సెప్టెంబర్20 (ప్రజాక్షేత్రం):**

మియాపూర్ లో జరిగిన పదవ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలో నార్సింగికి చెందిన అక్క చెల్లెలు జల్లి అన్విక,జల్లి ఆకృతి బంగారు పతకాలు సాధించడం జరిగిందని కరాటే కోచ్ ప్రసాద్ తెలిపారు.అయితే వీరు అంతర్రాష్ట్రియ కరాటే పోటీలకు అర్హత సాధించడం ఎంతోగొప్పవిషయం అన్నారు. దీంతో కోచ్ ప్రసాద్,తల్లిదండ్రులు,జల్లి రాజీవ్ గాంధీ,దివ్యరాణి ఆనందం వ్యక్తం చేశారు.




# కేటీఆర్‌ది రాజకీయ రాద్ధాంతమే

- **సాగునీటిపై పదేళ్ల పాలనలో ఏం చేశారో చెప్పాలి**
- **పోతిరెడ్డిపాడు, వెలిగొండపై అప్పట్లో ఎందుకు మౌనం?**
- **ఎల్‌నినోపై రాజకీయాలు చేయడం అవగాహన లేమికి నిదర్శనం**
- **వనపర్తి జిల్లా కాంగ్రెస్**

**వనపర్తి,సెప్టెంబరు 20 (ప్రజాక్షేత్రం):**

బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ శనివారం పెబ్బేరులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వాస్తవాల కంటే రాజకీయ ఆరోపణలకే ప్రాధాన్యమిచ్చారని కాంగ్రెస్ పార్టీ విమర్శించింది.

పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం సాగునీటి రంగంలో ఏం సాధించిందో ప్రజలకు వివరించకుండా, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై విమర్శలు చేయడం సరికాదని పేర్కొంది. ఈ మేరకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ ప్రకటన విడుదల చేసింది.

**పోతిరెడ్డిపాడుపై అప్పుడెందుకు మౌనం?**

సాగునీటి విషయంలో ప్రస్తుతం పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్న కేటీఆర్.. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణకు ఏం చర్యలు తీసుకున్నారో చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ఆంధ్రప్రదేశ్ చేపట్టిన పోతిరెడ్డిపాడు, వెలిగొండ ప్రాజెక్టుల అంశాలు ముందుకు సాగుతున్న సమయంలో తెలంగాణ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించింది.

పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 44 వేల క్యూసెక్కుల నుంచి 80 వేల క్యూసెక్కులకు పెంచే ప్రతిపాదన 2019లోనే వెలుగులోకి వచ్చిందని కాంగ్రెస్ పేర్కొంది. అప్పట్లో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ప్రయోజనాల కోసం గట్టిగా ఎందుకు స్పందించలేదని ప్రశ్నించింది. పదేళ్లు అధికారంలో ఉండి ఇప్పుడు రైతుల నీటి హక్కుల గురించి మాట్లాడటం రాజకీయ ప్రయోజనాల కోసమేనని విమర్శించింది.

**వెలిగొండ చరిత్రను విస్మరిస్తున్నారని విమర్శ**

వెలిగొండ ప్రాజెక్టు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలోనే ప్రారంభమైందని కాంగ్రెస్ తెలిపింది. 2004లో పరిపాలనా అనుమతులు పొందగా.. 2005లో పనులు ప్రారంభమైనట్లు కాగ్ నివేదికలో పేర్కొన్న విషయాన్ని గుర్తుచేసింది. ఇలాంటి ప్రాజెక్టుల చరిత్రను పక్కనపెట్టి ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నింటికీ కారణమన్నట్లుగా మాట్లాడటం సరికాదని పేర్కొంది.

**'ఏడు లక్షల ఎకరాలు' లెక్కలు చెప్పాలి**

బీఆర్ఎస్ పాలనలో ఏడు లక్షల ఎకరాలకు సాగునీరు అందించామని కేటీఆర్ చెబుతున్నారని.. ఆ లెక్కలకు సంబంధించిన వివరాలను ప్రజల ముందు ఉంచాలని కాంగ్రెస్ కోరింది. ఏ కొత్త ప్రాజెక్టులను నిర్మించారు? వాటి నుంచి ఎంత నీటిని విడుదల చేశారు? కొత్తగా ఎన్ని ఎకరాలకు సాగునీరు అందించారు? అనే వివరాలను వెల్లడించాలని డిమాండ్ చేసింది.

గత ప్రభుత్వాల హయాంలో నిర్మించిన ప్రాజెక్టుల ద్వారా వచ్చిన నీటిని తమ పాలనలో సాధించిన ఘనతగా చెప్పుకోవడం, కొత్త ప్రాజెక్టులను నిర్మించి నీటిని అందించడం రెండూ ఒకటి కాదని కాంగ్రెస్ పేర్కొంది.

**ఎల్‌నినోపై రాజకీయాలు తగవు**

ఎల్‌నినో వంటి సహజ వాతావరణ పరిణామాలను కూడా ప్రభుత్వాల వైఫల్యంగా చిత్రీకరించడం సరైంది కాదని కాంగ్రెస్ తెలిపింది. ఎల్‌నినో ప్రభావం వర్షపాతం, ఉష్ణోగ్రతలు, వాతావరణ పరిస్థితులపై ప్రభావం చూపుతుందని పేర్కొంది. దాని ప్రభావం ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా ఉండవచ్చని వివరించింది. ప్రకృతి సంబంధిత అంశాలను కూడా రాజకీయ విమర్శలకు ఉపయోగించుకోవడం సరైన విధానం కాదని పేర్కొంది.

**జూరాలపై వాస్తవాలు తెలుసుకోవాలి**

జూరాల ఆయకట్టు కింద ఒక్క ఎకరం ఎండినా ఊరుకోబోమని కేటీఆర్ చెప్పడం ఒకవైపు.. జూరాలలో నీరు లేదని పేర్కొనడం మరోవైపు ఉందని కాంగ్రెస్ విమర్శించింది. ప్రాజెక్టులో నీటి లభ్యత, నిల్వలు, విడుదలలు, ఆయకట్టు అవసరాలను శాస్త్రీయంగా పరిశీలించిన తర్వాతే వాస్తవ పరిస్థితులపై మాట్లాడాలని సూచించింది.

**రైతుల ప్రయోజనాలే ప్రభుత్వ లక్ష్యం**

తెలంగాణ రైతులకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పేర్కొంది. పక్క రాష్ట్రాలతో చర్చలు జరుపుతూ తెలంగాణకు రావాల్సిన నీటి వాటా కోసం ప్రభుత్వం చర్యలు కొనసాగిస్తోందని తెలిపింది. రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను పక్కనపెట్టి రాజకీయ విమర్శలు చేయడం వల్ల ప్రయోజనం ఉండదని కాంగ్రెస్ పార్టీ పేర్కొంది.

## దేవరకద్ర రహదారుల అభివృద్ధికి మరో ముందడుగు

- **రూ.134.98 కోట్లతో కీలక రహదారి పనులకు శంకుస్థాపన**
- **మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,వాకిటి శ్రీహరి చేతుల మీదుగా ప్రారంభం.**
- **దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు**

**దేవరకద్ర,సెప్టెంబర్ 20 (ప్రజాక్షేత్రం):**

దేవరకద్ర నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి మరో కీలక ముందడుగు పడింది. నియోజకవర్గంలోని ప్రధాన రహదారులను అభివృద్ధి చేయడంతో పాటు గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో రూ.134 కోట్ల 98 లక్షల నిధులతో చేపట్టనున్న మూడు ప్రధాన రహదారి పనులకు శంకుస్థాపన జరిగింది.

దేవరకద్ర మున్సిపాలిటీ పరిధిలోని మినిగోనిపల్లి వద్ద నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి కలిసి రహదారి పనులకు శంకుస్థాపన చేశారు.

**రూ.103.54 కోట్లతో దేవరకద్ర–కురుమూర్తి డబుల్ రోడ్డు**

దేవరకద్ర నుంచి మినిగోనిపల్లి, గుడిబండ, ముచ్చింతల, తిరుమలాపూర్, దాసర్‌పల్లి, గూడూరు మీదుగా శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం వరకు, అలాగే కురుమూర్తి దేవస్థానం నుంచి వెంకంపల్లి, పేరూరు, ముత్యాలంపల్లి, వర్నే వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ.103 కోట్ల 54 లక్షలు మంజూరయ్యాయి.

ఈ రహదారి అభివృద్ధితో దేవరకద్ర నుంచి కురుమూర్తి క్షేత్రానికి వెళ్లే మార్గం మరింత సౌకర్యవంతంగా మారడంతో పాటు, మార్గమధ్యంలోని గ్రామాలకు కూడా మెరుగైన రవాణా సదుపాయం అందనుంది.

**ఎన్‌హెచ్–44 నుంచి దేవరకద్ర వరకు రూ.13.43 కోట్లతో పనులు**

జాతీయ రహదారి-44 నుంచి పొన్నకల్, నందిపేట్, జీనుగురాళ్ల, డోకూర్ మీదుగా దేవరకద్ర వరకు రహదారి నిర్మాణం, మరమ్మతు పనులకు రూ.13 కోట్ల 43 లక్షలు కేటాయించారు. ఈ పనులతో ఆయా గ్రామాల ప్రజలకు దేవరకద్రకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి.

**భూత్పూర్–కర్వేన రహదారికి రూ.18.01 కోట్లు**

అలాగే భూత్పూర్ చౌరస్తా నుంచి భూత్పూర్, కొత్తమొల్గర, వెలికిచర్ల, భట్టుపల్లి తండా మీదుగా కర్వేన వరకు రహదారి విస్తరణ, మరమ్మతు పనులకు రూ.18 కోట్ల 1 లక్ష నిధులతో పనులు చేపట్టనున్నారు.

ఈ మూడు ప్రధాన రహదారి పనులకు కలిపి రూ.134 కోట్ల 98 లక్షల నిధులతో శంకుస్థాపన జరిగింది. రహదారి పనులు పూర్తయితే దేవరకద్ర నియోజకవర్గంలోని పలు గ్రామాలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. ప్రయాణ సమయం తగ్గడంతో పాటు ప్రజల రాకపోకలు సులభతరం కానున్నాయి. ముఖ్యంగా శ్రీశ్రీశ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానానికి వచ్చే భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యం అందడంతో క్షేత్ర అభివృద్ధికి కూడా ఈ రహదారులు మరింత ఊతమివ్వనున్నాయి.



**మంత్రులకు ఘన స్వాగతం**

అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన కోసం దేవరకద్ర నియోజకవర్గానికి విచ్చేసిన ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరిలకు ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు,సంబంధిత అధికారులు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థిగా మున్నూరు రవీందర్‌కు అవకాశం ఇవ్వాలి

- **భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావుకు జిల్లా కోర్ కమిటీ వినతి**

**వనపర్తి,సెప్టెంబర్ 20 (ప్రజాక్షేత్రం):**

రానున్న మెదక్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా వనపర్తికి చెందిన ప్రముఖ న్యాయవాది, పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మున్నూరు రవీందర్‌కు అవకాశం కల్పించాలని జిల్లా భాజపా నాయకులు కోరారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కోర్ కమిటీ సభ్యులు భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ శాసనమండలి సభ్యుడు ఎన్.రామచంద్రరావును కలిసి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా మున్నూరు రవీందర్ మాట్లాడుతూ.. గత 45 ఏళ్లుగా వనపర్తి నియోజకవర్గంలో భాజపా విస్తరణ కోసం పనిచేస్తున్నట్లు తెలిపారు. పార్టీ పట్టణ అధ్యక్షుడిగా రెండు పర్యాయాలు బాధ్యతలు నిర్వర్తించానని, ప్రస్తుతం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా కొనసాగుతున్నానని చెప్పారు.

ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగానూ పనిచేసినట్లు వివరించారు. 1994లో వనపర్తి నుంచి శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసినట్లు తెలిపారు.

పార్టీ విస్తరణ కోసం పనిచేస్తున్న సమయంలో నక్సలైట్ల దాడికి గురైన సందర్భాలు కూడా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. సుదీర్ఘకాలంగా పార్టీ కోసం చేసిన రాజకీయ సేవలను పరిగణనలోకి తీసుకుని మెదక్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని పార్టీ అధిష్ఠానాన్ని కోరారు.

**నాయకుల వినతి**

జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ మాట్లాడుతూ.. పార్టీ కోసం దీర్ఘకాలంగా పనిచేస్తున్న మున్నూరు రవీందర్ అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని రాష్ట్ర నాయకత్వాన్ని కోరినట్లు తెలిపారు. పట్టభద్రుల నియోజకవర్గం పరిధిలో పార్టీ బలోపేతానికి ఆయన సేవలను వినియోగించుకునే అవకాశం కల్పించాలని కోరారు.

కార్యక్రమంలో భాజపా రాష్ట్ర నాయకులు అయ్యగారి ప్రభాకర్‌రెడ్డి, సబిరెడ్డి వెంకట్‌రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ రాకాసి లోకనాథ్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.శ్రీశైలం, ఆర్.వెంకటేశ్వర్‌రెడ్డి, కేతూరి బుడ్డన్న, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు అనుజ్ఞరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్, న్యాయవాది విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన రామచిలకల యువరాజ్

**కర్నూలు,సెప్టెంబర్ 20 (ప్రజాక్షేత్రం):**

కర్నూలు జిల్లా డీసీసీ అధ్యక్షుడు క్రాంతికుమార్ నాయుడు ఆధ్వర్యంలో మంత్రాలయం మండలానికి చెందిన రామచిలకల యువరాజ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.

కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీతో కలిసి పనిచేసేందుకు యువరాజ్‌ను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించినట్లు నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పి.వి. మోహన్ సమక్షంలో యువరాజ్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని పార్టీలో చేరారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మంత్రాలయం మండలంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. యువరాజ్ చేరికతో మండలంలో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరుతుందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాత్రి సమయంలో కనిపించని ట్రాక్టర్.... తాపీ మేస్త్రీ మృతి



- రోడ్డుకు అడ్డంగా నిలిపిన ట్రాక్టర్‌ను ఢీకొట్టిన ద్విచక్రవాహనం
- రోడ్డు ప్రమాదంలో దుగ్గాపూర్ గ్రామ తాపీ మేస్త్రీ రుక్కయ్య(38) మృతి
- ట్రాక్టర్ యజమాని/డ్రైవర్‌పై కేసు
- పెద్దేముల్ ఎస్ఐ ఎం.ప్రశాంత్ వర్ధన్

**పెద్దేముల్,సెప్టెంబర్ 20 (ప్రజాక్షేత్రం):**

రోడ్డు ప్రమాదంలో ఓ తాపీ మేస్త్రీ మృతి చెంది,ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన పెద్దేముల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మన్సాన్ పల్లి గ్రామ శివారులో శనివారం రాత్రి చోటు చేసుకుంది.రోడ్డు మీద ఎలాంటి లైట్లు, ముందస్తు హెచ్చరికలు లేకుండా ట్రాక్టర్‌ను అడ్డంగా నిలిపి ఉంచడమే ప్రమాదానికి కారణమైనట్లు పోలీసులు తెలిపారు.ఈ ఘటనపై పెద్దేముల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.పెద్దేముల్ ఎస్ఐ ఎం.ప్రశాంత్ వర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం

వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం దుగ్గాపూర్ గ్రామానికి చెందిన వడ్డె రుక్కయ్య (38) తాపీ మేస్త్రీగా పనిచేస్తూ కుటుంబంతో కలిసి ధారూర్‌లో నివాసం ఉంటున్నారు. ఆయన బంధువైన వడ్డె అంజమ్మ అనారోగ్యంతో బాధపడుతుండటంతో నాటు వైద్యం చేయించేందుకు రుక్కయ్య,ఆయన భార్య వడ్డె భీమమ్మ, అంజమ్మ కలిసి శనివారం ధారూర్ నుంచి దుగ్గాపూర్‌కు మోటార్‌సైకిల్‌పై వెళ్లారు.వైద్యం చేయించుకుని తిరిగి రాత్రి సుమారు 7.30 గంటల సమయంలో ధారూర్‌కు బయలుదేరారు.ఈ క్రమంలో మన్సాన్ పల్లి గ్రామ శివారులోని బ్రిడ్జి వద్ద గణేష్ నిమజ్జనం పనుల నిమిత్తం నంబర్ ప్లేట్ లేని ఓ ట్రాక్టర్‌ను ఎలాంటి లైట్లు, హెచ్చరిక సూచనలు లేకుండా రోడ్డుకు అడ్డంగా నిలిపి ఉంచినట్లు పోలీసులు తెలిపారు. చీకట్లో ట్రాక్టర్ కనిపించకపోవడంతో ద్విచక్రవాహనం దానిని ఢీకొట్టింది.ప్రమాదంలో రుక్కయ్య నుదురు, పొట్ట భాగంలో తీవ్ర గాయాలు కావడంతో అధిక రక్తస్రావం జరిగింది.భీమమ్మ, అంజమ్మలకు కూడా గాయాలయ్యాయి.స్థానికులు వెంటనే క్షతగాత్రులను అంబులెన్స్‌లో తాండూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా,రుక్కయ్య అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి భార్య భీమమ్మ పెద్దేముల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.రోడ్డుపై ట్రాక్టర్‌ను నిర్లక్ష్యంగా నిలిపిన యజమాని/డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని ఎస్ఐ ఎం.ప్రశాంత్ వర్ధన్ తెలిపారు.

# కుటుంబ కలహాలతో తల్లి ముగ్గురు పిల్లలతో సహా అదృశ్యం

**కోటగిరి,సెప్టెంబర్ 20(ప్రజాక్షేత్రం):**

నిజామాబాద్ జిల్లా,కోటగిరి మండల పరిధిలోని యాద్గార్ పూర్ గ్రామానికి చెందిన బి.సాయి లత కుటుంబ కలహాలతో తన ముగ్గురు పిల్లలతో సహా అదృశ్యమైంది. శుక్రవారం భర్త ప్రశాంత్ తో గొడవ పడింది. ఈమెకు చైతన్య ,చైత్ర, చైతు అనే ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఎత్తొడ క్యాంప్ లో ఉన్న తన పుట్టింటికి వెళ్తానని చెప్పి వెళ్లి అదృశ్యమైంది. ఈ విషయమై అల్లుడు ప్రశాంత్ మామ లక్ష్మణుకు సమాచారం అందించగా యద్గర్పూర్ గ్రామానికి వచ్చి చూడగా జాడ తెలియలేదు.కూతురు వెళ్లే సమయంలో ఆకుపచ్చ పంజాబీ డ్రెస్ ధరించి ఉంది. సాయి లత తెలుగు కన్నడ మరాఠీ భాష మాట్లాడగలదు.ఈ మేరకు తండ్రి లక్ష్మణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు కోటగిరి ఎస్సై శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.






# పతకాలే లక్ష్యంగా ముందుకు సాగాలి

- జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వాకిటి శ్రీధర్

**వనపర్తి,సెప్టెంబర్ 20 (ప్రజాక్షేత్రం):**

అథ్లెటిక్స్ క్రీడాకారులు నిరంతరం సాధన చేస్తూ తమ శారీరక దారుఢ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వాకిటి శ్రీధర్ సూచించారు.

రాష్ట్ర, జాతీయస్థాయిలో పతకాలు సాధించి వనపర్తి జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

హనుమకొండలోని జేఎన్ స్టేడియంలో ఈ నెల 26, 27 తేదీల్లో నిర్వహించనున్న 12వ తెలంగాణ రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్-2026 పోటీలకు జిల్లా జట్టును ఎంపిక చేసేందుకు ఆదివారం వనపర్తి డాక్టర్ బాలకృష్ణయ్య స్టేడియం మైదానంలో ఎంపికలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వాకిటి శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు.అథ్లెటిక్స్‌లో ప్రతిభను మెరుగుపరుచుకోవాలంటే క్రమశిక్షణతో కూడిన సాధన ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు. పోటీల్లో పాల్గొనే ప్రతి క్రీడాకారుడు తన సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో ప్రదర్శించాలని సూచించారు. వనపర్తి జిల్లా అథ్లెట్లు గతంలో రాష్ట్ర, జాతీయస్థాయిలో పతకాలు సాధించి జిల్లాకు మంచి గుర్తింపు తీసుకొచ్చారని గుర్తుచేశారు. అదే స్ఫూర్తితో ప్రస్తుత క్రీడాకారులు కూడా రాణించి పతకాలు సాధించాలని కోరారు. జిల్లా నలుమూలల నుంచి సుమారు 200 మంది క్రీడాకారులు ఎంపికలకు హాజరయ్యారు. అనంతరం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వనపర్తి జిల్లా ఉత్తమ పీడీగా అవార్డు పొందిన జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నందిమల్ల శ్రీకాంత్‌ను వాకిటి శ్రీధర్ శాలువాతో సన్మానించారు.

కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఎండీ షంషీర్ అలీ,సీనియర్ క్రీడాకారుడు అహ్మద్,పీడీ నందన్,పీఈటీలు జబ్బార్,మహేష్,ఉమాశంకర్, దామోదర్,అజయ్,వహీద్, గోవింద్,మాలతి,స్రవంతి తదితరులు పాల్గొన్నారు.



# కూటమి పాలలో ఎస్సీలకు చైర్మన్ పీఠం కల్పించే విధంగా చొరవ తీసుకోవాలి

**నంద్యాల,సెప్టెంబర్ 20 (ప్రజాక్షేత్రం):**

రాష్ట్రంలో త్వరలో జరగబోయే పురపాలక సంఘం, నగర పంచాయతీ,మున్సిపల్ ఎన్నికలు జరిపించేందుకు కూటమి ప్రభుత్వం కసరత్తు మొదలుపెట్టింది.ఈ నేపథ్యంలోనే నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మున్సిపాలిటీ చైర్మన్ పీఠం ఎస్సీలకే కూటమి పాలకులు అవకాశం కల్పించే విధంగా చొరవ తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు పెరుమాళ్ళ చెన్నకేశవులు,మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మురహరి మల్లయ్య,ఆత్మకూరు తాలూకా మాల మహానాడు సీనియర్ నాయకులు ప్రాతకోట రమేష్,ఆత్మకూరు తాలూకా ఉపాధ్యక్షులు సీనియర్ పాత్రికేయులు సగినేల రవికుమార్,కెవిపిఎస్ జిల్లా నాయకులు నక్క సంపత్,నేరేడు స్వాములు,గుంపుల నాగన్న లు పేర్కొన్నారు.ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ స్ఫూర్తి కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ ఆత్మకూరు పురపాలక సంఘంలో ఇప్పటివరకు ఎస్సీలకు ఏ పాలకులు కూడా చైర్మన్ గా అవకాశం కల్పించలేదు వీటితోపాటు పట్టణంలో 32 వార్డులలో ఎస్సీలకే అధిక సీట్ల ప్రాధాన్యత కల్పించి కూటమిపాలనలోనైనా రిజర్వేషన్ ప్రకారంగా ఎస్సీలకే చైర్మన్ పీఠం కేటాయించాలని మాల మహానాడు కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఇదివరకే ఓసి బిసి మైనార్టీ వారు చైర్మన్ పీఠం ఇదివరకు కేటాయించారు ఆత్మకూరు మేజర్ గ్రామపంచాయతీ ఏర్పడినప్పటి నుండి ఇంతవరకు ఎస్సీలకు సర్పంచ్ గాని చైర్మన్గా గాని అవకాశాలు కల్పించలేదు 2024 అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం గెలుపు కోసం మాల మహానాడు ఎంతో కృషి చేసింది రాజకీయంగా అప్పుడు ఇచ్చిన మాట ప్రకారం గా ఎస్సీలకు రాజకీయంగా అవకాశాలు కల్పిస్తామని కూటమి ప్రభుత్వ నేతలు హామీ ఇచ్చారు.ఇచ్చిన మాట ప్రకారంగానే ఆత్మకూరు మున్సిపాలిటీలో చైర్మన్ పీఠం ఎస్సీలకే



కేటాయించాలని మాలమహానాడు నాయకులు పత్రికా ముఖంగా తెలియజేశారు.

**కొత్తపల్లి మండలంలో ఎంపీపీ జడ్పిటిసి స్థానాలను ఎస్సీలకే కేటాయించాలి**

నందికొట్కూరు నియోజకవర్గం లోని కొత్తపల్లి మండలంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో సర్పంచి స్థానాలను పెంచుతూ జడ్పిటిసి ఎంపీపీ స్థానాలను ఎస్సీలకే కేటాయించాలని మాల మహానాడు తాలూకా సీనియర్ నాయకులు ప్రాతకోట రమేష్ కెవిపిఎస్ జిల్లా నాయకులు నక్క సంపత్ లు డిమాండ్ చేశారు.



## శ్రీ శివ రామాంజనేయ ఆలయ గణేష్ ఉత్సవ సమితి మండపంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన కొండాపురం క్రాంతి కిరణ్ యాదవ్

**మహేశ్వరం సెప్టెంబర్.20 (ప్రజాక్షేత్రం):**

మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం శంషాబాద్ జిహెచ్ఎంసి పరిధి జల్ పల్లి సర్కిల్ 17 జల్ పల్లి గ్రామంలో శ్రీ శివ రామాంజనేయ గణేష్ ఉత్సవ సమితి మండపంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన కొండాపురం కరుణాకర్ యాదవ్ మరియు వారి కుమారుడు కాంతి కిరణ్ యాదవ్. ఈ సందర్భంగా విఘ్నేశ్వరుడికి కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జల్ పల్లి గ్రామ ఆలయ కమిటీ సభ్యులు సూర్ రెడ్డి జంగారెడ్డి,గొరిగే మల్లేష్,యంజాల మహేందర్,దూడల బాలరాజ్ గౌడ్,ఎస్. సత్తిరెడ్డి,ఎస్. నాగుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రేమ్ నగర్ కాలనీలో ప్రశాంతంగా గణపయ్య నిమజ్జనం

- ఏడు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలు
- కోలాటాలతో అలరించిన మహిళలు, ఆడపడుచులు.

**నవాబుపేట్,సెప్టెంబర్ 20(ప్రజాక్షేత్రం):**

నవాబుపేట్ మండలంలోని అక్నాపూర్ గ్రామంలో గల ప్రేమ్ నగర్ కాలనీలో ఏడు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో నిర్వహించిన గణేష్ ఉత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. ప్రేమ్ నగర్ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుడికి ఏడు రోజుల పాటు ప్రత్యేక పూజలు, భక్తి కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించారు. నిమజ్జన ఊరేగింపులో మహిళలు, ఆడపడుచులు నిర్వహించిన కోలాటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

నిమజ్జనానికి ముందు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులు కొబ్బరికాయలు, పూలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం వినాయక విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి భక్తుల నామస్మరణల మధ్య ఊరేగింపుగా నిమజ్జనానికి తరలించారు. 'గణపతి బప్పా మోరియా' అంటూ భక్తులు చేసిన నినాదాలతో కాలనీలో భక్తి వాతావరణం నెలకొంది.

ఈ సందర్భంగా మహిళలు, ఆడపడుచులు సంప్రదాయబద్ధంగా కోలాటాలు ఆడుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు. యువకులు, చిన్నారులు సైతం నిమజ్జన కార్యక్రమంలో పాల్గొని గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. గ్రామ పెద్దలు, కాలనీ వాసులు, ఉత్సవ కమిటీ సభ్యులు సమన్వయంతో కార్యక్రమాన్ని నిర్వహించడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిమజ్జనం ప్రశాంతంగా ముగిసింది.

ఏడు రోజుల పాటు గణేష్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన గ్రామస్థులకు, కాలనీ వాసులకు ఉత్సవ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. భక్తుల సమిష్టి సహకారంతో ఉత్సవాలు సంతోషకరమైన వాతావరణంలో ముగిశాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రేమ్ నగర్ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు,యువకులు, మహిళలు,ఆడపడుచులు, చిన్నారులు,కాలనీ వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






## బాలాపూర్ గడ్డ నుండి రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలుగా ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన ఆవుల యాదయ్య

- మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఆవుల యాదయ్య

**మహేశ్వరం,సెప్టెంబర్ 20 (ప్రజాక్షేత్రం):**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలానికి చెందిన చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి నియోజకవర్గంలో ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ఎంతో కృషి చేయడం జరిగిందని మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఆవుల యాదయ్య అన్నారు. పారిజాత నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గంలో పాటు రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ మరింత బసవేతం అవుతుందని ఆకాంక్షించారు. మహేశ్వరం నియోజకవర్గం నుంచి జిల్లా అధ్యక్ష పదవి దాకా వెళ్లిన సందర్భంగా పారిజాత నర్సింహారెడ్డి కి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని మహేశ్వరం మండల్ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల యాదయ్య తెలియజేశారు.

## కౌట్ల (కే) గ్రామంలో విషాదం.. పిడుగుపడి ఆరు గేదెలు మృతి

**నిర్మల్ జిల్లా,సెప్టెంబర్ 20 (ప్రజాక్షేత్రం):**



నిర్మల్ రూరల్, మండల పరిధిలోని, కౌట్ల (కే) గ్రామంలో ఆదివారం చోటుచేసుకున్న ప్రకృతి విపత్తు తీవ్ర విషాదాన్ని నింపింది. ఆకస్మికంగా కురిసిన భారీ వర్షం, ఉరుములు, మెరుపులతో కూడిన పిడుగుపాటుకు ఆరు గేదెలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాయి.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం. రోజువారీలాగే ఆదివారం ఉదయం రైతులు తమ పశువులను సమీపంలోని పొలాల్లో మేత కోసం తోలుకెళ్లారు. అయితే మధ్యాహ్న సమయంలో ఒక్కసారిగా వాతావరణం మారిపోయి, ఈదురుగాలులతో కూడిన ఆకస్మిక వర్షం ప్రారంభమైంది. దీంతో వర్షం నుంచి తలదాచుకునేందుకు మేతకు వెళ్లిన గేదెలు సమీపంలో ఉన్న ఒక పెద్ద చెట్టు కిందకు చేరాయి. దురదృష్టవశాత్తూ అదే సమయంలో ఆ చెట్టుపై అత్యంత శక్తివంతమైన పిడుగు పడింది.ఈ తీవ్రమైన పిడుగుపాటు ధాటికి చెట్టు కింద ఉన్న ఆరు గేదెలు అక్కడికక్కడే విగతజీవులుగా పడిపోయాయి. తమ కళ్ల ముందే ప్రాణాధారమైన మూగజీవాలు మృతి చెందడంతో వాటి యజమానులైన రైతులు ఒక్కసారిగా దిగ్భ్రాంతికి లోనయ్యారు. తమ కుటుంబాలకు జీవనోపాధిగా నిలుస్తూ చేదోడు వాదోడుగా ఉన్న పశువులు మరణించడంతో రైతులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ప్రమాదం వల్ల రైతులకు లక్షలాది రూపాయల మేర నష్టం వాటిల్లింది .ఈ ఘటనపై సమాచారం అందుకున్న స్థానిక రెవెన్యూ మరియు పశుసంవర్థక శాఖ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. తమను ఆర్థికంగా కోలుకోలేని దెబ్బ తీసిన ఈ విపత్తుపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని, నష్టపోయిన తమకు తగిన పరిహారం అందించి ఆదుకోవాలని బాధిత రైతులు, గ్రామస్తులు కన్నీళ్లతో వేడుకుంటున్నారు.

## పాలజ్ గణపయ్య దర్శనానికి పోటెత్తిన భక్తులు.. కిటకిటలాడిన భైంసా బస్టాండ్!

**నిర్మల్ జిల్లా,సెప్టెంబర్ 20 (ప్రజాక్షేత్రం)**

పాలజ్, ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాలజ్ లో కొలువైన కర్ర గణపయ్య దర్శనానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో ఆదివారం ఉదయం నుంచే భైంసా పరిసర ప్రాంతాల్లో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. సెలవు దినం కావడంతో భక్తుల తాకిడి ఒక్కసారిగా పెరిగింది. ఉదయం నుంచే భక్తులు భైంసా బస్ స్టేషన్‌కు చేరుకోవడంతో డిపో ప్రాంగణమంతా ప్రయాణికులతో కిటకిటలాడింది.

**ప్రత్యేక బస్సుల ఏర్పాటు**

భక్తుల ప్రయాణ అవసరాలు, రద్దీని ముందే ఊహించిన ఆర్టీసీ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. భక్తులకు ఎలాంటి రవాణా ఇబ్బందులు కలగకుండా ఉదయం 8 గంటలలోపే భైంసా నుంచి పాలజ్ క్షేత్రానికి సుమారు 20 ప్రత్యేక బస్సులను నడిపినట్లు ఆర్టీసీ ఉన్నతాధికారులు వెల్లడించారు. బస్ స్టేషన్‌లో ప్రయాణికులు వేచి ఉండే అవసరం లేకుండా నిరంతరం సర్వీసులను అందుబాటులో ఉంచారు.

**ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా నిరంతర పర్యవేక్షణ**

గణపయ్య దర్శనానికి వచ్చే భక్తుల రద్దీని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని అధికారులు తెలిపారు. ప్రయాణికుల తాకిడి మరింత పెరిగితే, దానికి అనుగుణంగా అవసరాన్ని బట్టి అదనపు బస్సులను కూడా అందుబాటులోకి తీసుకొచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. భక్తులకు ఎక్కడా ప్రయాణ ఇబ్బందులు కలగకుండా, సురక్షితంగా క్షేత్రానికి చేరుకునేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆర్టీసీ యాజమాన్యం స్పష్టం చేసింది.



## రాఘవేంద్ర నగర్‌లో అన్నదాన కార్యక్రమం

**ఉప్పల్, ఆగస్టు 20 (ప్రజాక్షేత్రం):**

శ్రీ రాఘవేంద్ర నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానాన్ని ప్రారంభించి భక్తులతో కలిసి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

కాలనీవాసులతో మాట్లాడి వారి సమస్యలను, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అన్నదాన కార్యక్రమ నిర్వాహకులను, మండప నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కాలనీ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.



## ఎల్లారెడ్డిగూడలో ఘోర రోడ్డు ప్రమాదం.. ఇద్దరు మృతి

- **మట్టి దిబ్బను తప్పించబోయి- స్కూటీ అదుపుతప్పి.. టిప్పర్ కిందకు**

**కాప్రా, సెప్టెంబర్ 20 (ప్రజాక్షేత్రం):**

మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లాలోని కాప్రా మండలం ఎల్లారెడ్డిగూడలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువతి, బాలుడు మృతి చెందారు. పోలీసుల వివరాల ప్రకారం.. కాప్రాకు చెందిన మార్తల వెంకట దీప్తికరెడ్డి (21), ఎల్లారెడ్డిగూడకు చెందిన గంధం అమర్త్య (15) ఒకే స్కూటీపై వెళ్తున్నారు. రాత్రి 9.30 గంటల సమయంలో రాయల్ ఇరానీ కేఫ్ సమీపంలో రోడ్డుపై ఉన్న మట్టి దిబ్బను తప్పించబోయి స్కూటీ అదుపుతప్పి జారిపోయింది.

అదే సమయంలో కాప్రా నుంచి ఎల్లారెడ్డిగూడ వైపు మట్టితో వెళ్తున్న టిప్పర్ వెనుక భాగంలో ఇద్దరూ పడిపోయారు. టిప్పర్ వెనుక చక్రాలు దీప్తికపై నుంచి వెళ్లడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. అమర్త్యకు తీవ్ర తలగాయం కావడంతో అతడు మృతి చెందాడు. ప్రమాదానికి కారణమైన టిప్పర్ డ్రైవర్ గుంజ నరసింహ (28)ను పోలీసులు గుర్తించారు. మృతురాలి తండ్రి మార్తల సూర్యనారాయణరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మల్టీపర్పస్ స్టాల్ లో అదనపు చార్జీల వసూలు ప్రయాణికుల దగ్గర దోపిడి

- **లీటర్ వాటర్ బాటిల్ పైన అదనపు 6 రూపాయలు**

**వికారాబాద్ సెప్టెంబర్ 20(ప్రజాక్షేత్రం):**

దక్షిణ మధ్య రైల్వే వికారాబాద్ రైల్వే జంక్షన్ లో మల్టీ పర్పస్ స్టాల్ వికారాబాద్ బేగంపేట్ సికింద్రాబాద్ మల్టీ పర్పస్ స్టాల్లో ఒక లీటర్ వాటర్ బాటిల్ పై ఎమ్మార్పీ రేట్స్ 14 రూపాయలు ఉండగా అదనపు చార్జీ ఆరు రూపాయలు తో అమ్మడం దాన్ని ప్రశ్నించినందుకు ప్రయాణికులపై స్టాల్ సిబ్బంది దాడికి పాల్పడుతున్నారు. అదనపు చార్జీలు వసూలు చేస్తే రైల్వే శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకుంటారని ప్రజలకు నమ్మకం ఉంది అయినా స్టాల్లో ఇష్టానుసారంగా ప్రయాణికుల దగ్గర ఫ్రిడ్జికూలింగ్ చార్జీలతో వసూలు చేయడం జరుగుతుంది రైలులో నిర్దిష్ట ధర ఎంఆర్పి కంటే ఎక్కువ చేయడంపై ప్రయాణికులు ఫిర్యాదు చేసినప్పుడు జరిగిన కొన్ని ప్రధాన దాడులు ఘటనలు జరుగుతున్నాయి. వాటిపై రైల్వే శాఖ చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు జరిమానాలు ఎమ్మార్పీ కంటే ఎక్కువగా విక్రయిస్తే రైల్వే శాఖ సంబంధిత క్యాటరింగ్ సంస్థలపై లేదా వండర్లపై చర్యలు తీసుకుంటారా వేచి చూడలి. అదనంగా వసూలు చేసిన వెండర్లపై రైల్వే అధికారులు సదరు కాంటాక్ట్లపై చర్యలు తీసుకుంటారాని ప్రజల్లో నమ్మకం దక్షిణ మధ్య రైల్వే సిబ్బందిపై నమ్మకం ఉందని ప్రజలకు అభి భయపడ్డారు

బేగంపేట్ వికారాబాద్ దక్షిణ మధ్య రైల్వే సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఫిర్యాదు చేసినప్పటికీ స్పందించారు వారిని వివరణ కోరగా : మల్టీపర్పస్ స్థాలపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.







## ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలి

- **చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య**

**మొయినాబాద్, సెప్టెంబర్ 20(ప్రజాక్షేత్రం):**

ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పెద్దమంగళారం గ్రామంలో అజాద్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని చేవెళ్ల శాసనసభ్యులు కాలె యాదయ్య సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదాత చేగూరి గోపాల్ గౌడ్ , కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన ప్రసాద కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. భక్తి భావం, దైవచింతన మనిషిలో మానసిక ప్రశాంతతను పెంపొందించడంతోపాటు మంచి మార్గంలో నడిపిస్తాయని తెలిపారు. యువత ఐక్యమత్యంతో ఇలాంటి ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామకృష్ణ గౌడ్, మాజీ ఎంపీటీసీ జైపాల్ రెడ్డి, గోపాల్ గౌడ్, ధనరాజ్, సాయి, శ్రీకాంత్, విజయ్, ప్రశాంత్ శ్రీకాంత్ అజాద్ యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# గంగసాగర్‌లో దళితులపై దాడి ఆరోపణలు

- **వినాయక నిమజ్జన ఊరేగింపులో కుల వివక్షకు పాల్పడ్డారని ఆరోపణలు.. కత్తులతో దాడి చేశారంటూ కేవీపీఎస్ ఆగ్రహం**
- **నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి.. బాధితులకు వైద్యం, పరిహారం, పోలీసు రక్షణ కల్పించాలి**

**వికారాబాద్ బ్యూరో,సెప్టెంబర్ 20 (ప్రజా-క్షేత్రం):**

యాలాల మండలం గంగసాగర్ గ్రామంలో సెప్టెంబర్ 18న జరిగిన వినాయక నిమజ్జన ఊరేగింపు సందర్భంగా దళిత యువకులపై కొంతమంది వ్యక్తులు కులం పేరుతో దూషిస్తూ భౌతిక దాడికి పాల్పడ్డారని కేవీపీఎస్ నాయకులు ఆరోపించారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండించిన కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు రాయల్ నవీన్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య.. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కేవీపీఎస్ నాయకుల ప్రకారం.. వినాయక నిమజ్జన ఊరేగింపులో డీజే ముందు దళిత యువకులు డ్యాన్స్ చేయడం, వినాయక చవితి ఉత్సవాలకు సంబంధించిన చందాల విషయంలో తలెత్తిన వివాదం నేపథ్యంలో ఘర్షణ చోటుచేసుకున్నట్లు ఆరోపించారు. ఈ క్రమంలో దళిత యువకులను కులం పేరుతో దూషించి, కత్తులతో దాడి చేయడంతో పలువురికి రక్తగాయాలయ్యాయని వారు పేర్కొన్నారు. ఈ ఘటనలో హరిజన్ శివకుమార్, దేవనూరు జగత్, అర్జున్ ఆనందం, హరిజన వీరేశం, దేవనూరు భరత్, అర్జున్ వీరప్ప, అర్జున్ భీమమ్మ తదితరులు బాధితులుగా ఉన్నారని కేవీపీఎస్ తెలిపింది.





దాడికి సంబంధించి ఈసరి జమలప్ప, పట్నం నర్సింహులు, కోడి అంజయ్య, కోడి హనుమంతు, ఈసరి యాదయ్య, ఈసరి వెంకటయ్య, ఈసరి శ్రీకాంత్, మద్దులపల్లి నర్సిములు, మద్దులపల్లి శ్రీనివాస్, సర్పంచ్ మద్దులపల్లి మల్లేశం, చిగుర్లపల్లి అనంతయ్య, చిగుర్లపల్లి బాలరాజ్, చిగుర్లపల్లి ప్రసాద్, ఈసరి అంజయ్య, కిష్టాపురం నరసింహులు తదితరుల పేర్లను కేవీపీఎస్ నాయకులు ప్రస్తావించారు. అయితే ఈ పేర్లు ప్రస్తుతం ఆరోపణల నేపథ్యంలో మాత్రమే ప్రస్తావించబడుతున్నాయి; వారి పాత్రపై పోలీసు దర్యాప్తు, న్యాయపరమైన నిర్ధారణ జరగాల్సి ఉంది.




**ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద చర్యలు తీసుకోవాలని డిమాండ్**

కులం పేరుతో అవమానించడం, దాడికి పాల్పడటం వంటి ఆరోపణలు తీవ్రంగా పరిగణించాల్సిన అంశాలని కేవీపీఎస్ నాయకులు పేర్కొన్నారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలు నిర్ధారించిన అనంతరం వర్తించే చట్టాల ప్రకారం కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. ముఖ్యంగా అర్హత ఉన్నట్లయితే ఎస్సీ/ఎస్టీ (అట్రాసిటీస్) చట్టంలోని నిబంధనలను అమలు చేయాలని కోరారు.

**బాధితులకు వైద్యం.. కుటుంబాలకు రక్షణ**

దాడిలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన ప్రభుత్వ సహాయం మరియు నిబంధనల ప్రకారం పరిహారం అందించాలని కేవీపీఎస్ కోరింది. గ్రామంలో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా బాధిత కుటుంబాలకు పోలీసు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేసింది.

**నిష్పక్షపాత విచారణకు డిమాండ్**

గంగసాగర్ ఘటనపై పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి, సంఘటనకు అసలు కారణాలు ఏమిటి, ఎవరి పాత్ర ఎంతవరకు ఉంది, దాడికి సంబంధించిన ఆధారాలు ఏమిటి అనే అంశాలను స్పష్టంగా తేల్చాలని కేవీపీఎస్ నాయకులు కోరారు. బాధితుల ఫిర్యాదులను నమోదు చేసి, వైద్య నివేదికలు, ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలు, వీడియోలు వంటి ఆధారాలను పరిశీలించాలని డిమాండ్ చేశారు.

పండుగలు ప్రజలను కలిపే వేదికలుగా ఉండాలని, కుల వివక్ష లేదా హింసకు అవి వేదికలు కాకూడదని కేవీపీఎస్ నాయకులు పేర్కొన్నారు. చట్టాన్ని ఎవరూ తమ చేతుల్లోకి తీసుకోకూడదని, గ్రామంలో శాంతిభద్రతలను కాపాడుతూ బాధితులకు న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోగులాలయ, జటావత్ శీను నాయక్,శీను, లక్ష్మయ్య,అనిల్,శీను తదితరులు పాల్గొన్నట్లు కేవీపీఎస్ నాయకులు తెలిపారు.

## 5 గ్రాముల బంగారం లక్కీ విన్నర్‌గా దాసరి సాయమ్మ

- **1,473 మంది పాల్గొన్న లక్కీ డ్రా**
- **రూ.100తో లాటరీ రసీదులు పొందిన ఆశావాహులు**
- **సర్పంచ్, ఉపసర్పంచ్ సమక్షంలో బంగారం లక్కీ డ్రా**
- **అదృష్టం వరించి 5 గ్రాముల బంగారం గెలుచుకున్న పెద్దేముల్ గ్రామానికి చెందిన దాసరి సాయమ్మ**
- **బీసీ కాలనీ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఉల్లాసంగా, ఉత్సాహంగా లక్కీ డ్రా నిర్వహణ**

**పెద్దేముల్, సెప్టెంబర్ 20(ప్రజాక్షేత్రం):**



వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం పెద్దేముల్ మండల కేంద్రంలోని బీసీ కాలనీ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన బంగారం లక్కీ లాటరీ డ్రాలో పెద్దేముల్ మండల కేంద్రానికి దాసరి సాయమ్మ విజేతగా నిలిచారు. వినాయక ఉత్సవాల సందర్భంగా బీసీ కాలనీ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ లక్కీ డ్రాలో మొత్తం 1,473 మంది సభ్యులు పాల్గొన్నారు. ఒక్కో లాటరీ రసీదును రూ.100 చొప్పున విక్రయించారు. లక్కీ డ్రాలో 5 గ్రాములు (మాసాలా) బంగారం బహుమతిగా ప్రకటించగా,లక్కీ విన్నర్‌గా దాసరి సాయమ్మ ఎంపికయ్యారు. ఈ లక్కీ డ్రా ను పెద్దేముల్ గ్రామ సర్పంచ్ డివై. నర్సింహులు, ఉపసర్పంచ్ డివై.ప్రసాద్ లతో పాటు వినాయక ఉత్సవ కమిటీ సభ్యుల సమక్షంలో నిర్వహించారు. విజేతగా ఎంపికైన దాసరి సాయమ్మకు ఉత్సవ కమిటీ సభ్యులు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ కాలనీ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు,కాలనీ ప్రజలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ భూ సమస్యలు, ధ్రువీకరణ పత్రాలు సకాలంలో జారీ చేయని వైనం

- **విధులు నిర్వర్తించని తాహసిల్దార్, ఉప తహసిల్దార్ ల మధ్య సమన్వయ లోపం,**
- **రైతులు, పత్రాల బాధితులు,**
- **జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించాలి.**
- **కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య,**

**యాలాల సెప్టెంబర్ 20(ప్రజాక్షేత్రం):**




యాలాల మండల కేంద్రంలో ఉన్న తహసిల్దార్ కార్యాలయం లో పెండింగ్ భు సమస్యలు, పురస్కరించకుండా, గ్యాప్, కులం, ఆదాయం, నివాసం, వంటీ ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడం లేదని కెవిపిఎస్ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య పేర్కొన్నారు. ఆదివారం ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ.. గ్యాప్ సర్టిఫికెట్ కోసం నెల రోజుల వ్యవధి పడుతుంది. ఓ విద్యార్థి గ్యాప్ పత్రము కొరకు కావలసిన డాక్యుమెంట్స్ అన్ని సబ్మిట్ చేసిన గాని తహసిల్దార్ నెల రోజుల చెక్కర్లు కొట్టిచ్చుకున్నారు. నేను జూనియర్, సీనియర్ తాహసిల్దారును అడిగి తెలుసుకుంటాను. ఈ రకంగా మామూలు జనాలను కార్యాలయం చుట్టూ తిప్పుకోవడం అధికారులకు ఆనవాయితీగా మారింది. అని సెక్షన్ ఆఫీసులో అధికారులు కాలయాపన చేశారు. తీరా నెల తర్వాత ఒకే పత్రానికి మీ సేవలో మూడు సార్లు అప్లికేషన్ పెట్టుకున్నాక అప్పుడు పత్రము అందింది. ఈ రకంగా తమ పనుల కోసం తాహసిల్దార్ ఆఫీస్ కి వచ్చి పోయేవారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కులం, ఆదాయం, నివాసం, వంటి ధ్రువీకరణ పత్రాలు కూడా అంతే.. రైతు పెండింగు భూ సమస్యల పరిష్కారానికి ప్రతి రోజు కార్యాలయానికి వస్తు రైతులు దర్శనం చేసుకుంటున్నారు. ఈ విధంగా తహసిల్దార్ మరియు నాయబ్ తహసిల్దార్ మధ్య సమన్వయం లేక మండలంలోని ప్రజలందరూ తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. మండల తాహసిల్దార్ కార్యాలయంలో కిందిస్థాయి ఉద్యోగుల జీతాలు చెల్లింపుల విషయంలో కూడా ఇద్దరి మధ్య సమన్వయ లేక కిందిస్థాయి సిబ్బంది ఇబ్బందికి గురవుతున్నారు. అదే విధంగా ఉద్యోగుల పైన నాయబ్ తాహసిల్దార్, యొక్క మాట వింటే మీ యొక్క జీతాలు చెల్లింపులు చేయను అని ఆదేశిస్తున్నారు. యాలాల మండలం తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యం వహిస్తున్న తాహసిల్దార్ గారి పై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. లేని యెడల యాలాల మండల కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## నేడు తట్టేపల్లి సొసైటీ చైర్మన్‌గా పి.మహిపాల్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ

**పెద్దేముల్, సెప్టెంబర్ 20(ప్రజాక్షేత్రం):**

వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం పెద్దేముల్ మండలం తట్టేపల్లి పీఏసీఎస్ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన పి.మహిపాల్‌రెడ్డి నేడు బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం 10.30 గంటలకు తట్టేపల్లి పీఏసీఎస్ కార్యాలయంలో బాధ్యతల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. నూతన చైర్మన్‌గా పినెముల మహిపాల్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించనున్న నేపథ్యంలో పీఏసీఎస్ సభ్యులు,రైతులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.రైతుల సంక్షేమం, సహకార సంఘం అభివృద్ధికి నూతన చైర్మన్ పి.మహిపాల్ రెడ్డి కృషి చేయాలని పలువురు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమానికి సంబంధించి ఇప్పటికే అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేసి నిర్వాహకులు ప్రమాణ స్వీకారానికి సర్వం సిద్ధం చేశారు.



## భైంసా తైబజార్ రద్దు.. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు!

**నిర్మల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20(ప్రజాక్షేత్రం):**

భైంసా పట్టణ కేంద్రంలో వీధి వ్యాపారులు, రోడ్డు పక్కన వ్యాపారాలు చేసుకునే చిరు వ్యాపారుల నుంచి రోజువారీగా వసూలు చేసే తైబజార్ అగ్రిమెంట్‌ను పూర్తిగా రద్దు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ లింగయ్య ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ఈ రద్దు నిర్ణయానికి సంబంధించి ఆయన వివరాలను వెల్లడించారు.గత కొంతకాలంగా పట్టణంలో కొనసాగుతున్న తైబజార్ వసూళ్ల ఒప్పందాన్ని పురపాలక సంఘం రద్దు చేయడంతో, సదరు తైబజార్ కాంట్రాక్టర్ ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ న్యాయస్థానాన్ని (కోర్టును) ఆశ్రయించారని కమిషనర్ తెలిపారు. ప్రస్తుతం ఈ వ్యవహారం న్యాయస్థానం పరిధిలో ఉందని, కోర్టు జారీ చేసిన తాజా ఆదేశాల ప్రకారం.. పట్టణంలోని చిరు వ్యాపారులు, తోపుడు బండ్ల వ్యాపారులు, వీధి వ్యాపారులు ఎవరూ కూడా ప్రస్తుతం ఎలాంటి తైబజార్ డబ్బులు (పన్నులు) చెల్లించాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు.కోర్టు ఆదేశాలు అమల్లో ఉన్నందున, వ్యాపారులు ఎవరైనా సరే కాంట్రాక్టర్‌కు గానీ లేదా వారి ప్రతినిధులకు గానీ ఎలాంటి రుసుములు చెల్లించి నష్టపోవద్దని సూచించారు. ఇదే క్రమంలో మున్సిపాలిటీ నిబంధనలను, కోర్టు ఆదేశాలను ఉల్లంఘించి ఎవరైనా అక్రమంగా వసూళ్లకు పాల్పడినా, లేదా వ్యాపారులను ఇబ్బందులకు గురిచేసినా వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ లింగయ్య తీవ్రంగా హెచ్చరించారు.



## భగవంతుని ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

- **సర్పంచ్ మద్యపాగ కృష్ణ**

**మొయినాబాద్, సెప్టెంబర్ 20(ప్రజాక్షేత్రం):**

భగవంతుని ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని సర్పంచ్ మద్యపాగ కృష్ణ అన్నారు. అమ్డాపూర్ గ్రామంలోని శ్రీ హనుమాన్ ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక ఉత్సవాలు భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన స్వామివారి లడ్డూ వేలం పాటలో భక్తులు పోటీపడి ఉత్సాహంగా పాల్గొన్నారు.గ్రామస్తులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన లడ్డూ వేలం పాటలో సర్పంచ్ మద్యపాగ కృష్ణ రూ. 22,000 లకు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మద్యపాగ కృష్ణ మాట్లాడుతూ.. భగవంతుని ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామంలో ఐక్యతను, భక్తిభావాన్ని మరింత పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## 51వ సారి రక్తదానం చేసిన కౌన్సిలర్ ప్రభాకర్ యాదవ్

**మొయినాబాద్, సెప్టెంబర్ 20(ప్రజాక్షేత్రం):**



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 25 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా చేపట్టిన 'సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా మొయినాబాద్ మున్సిపల్ 9వ వార్డు కౌన్సిలర్ ముదిగొండ ప్రభాకర్ యాదవ్ తన సేవాతత్పరతను చాటుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక రక్తదాన శిబిరంలో ఆయన ఓపాజిటివ్ రక్తదానం చేశారు. జీవితంలో తాను 51వ సారి రక్తదానం చేయడం ఎంతో గర్వంగా ఉందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం ముదిగొండ ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ.. సమాజంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తం అందించి ఆదుకోవడం కంటే గొప్ప సేవ మరొకటి లేదన్నారు. ఇప్పటివరకు తాను చేస్తున్న ఈ రక్తదాన కార్యక్రమానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. శ్రీరామ భగవానుని ఆశీస్సులతో ఇప్పటివరకు ఎలాంటి అనారోగ్య సమస్యలు లేకుండా ఈ సేవను కొనసాగిస్తున్నానని, భగవంతుడి దయతో తన జీవితం ఉన్నంతకాలం ఇదే స్ఫూర్తితో రక్తదాన సేవలను నిరంతరం కొనసాగిస్తానని ఆయన స్పష్టం చేశారు.

## నిరుపేదలకు సీఎం సహాయనిధి వరం

- **మాజీ జడ్పీటీసీ కాలె శ్రీకాంత్**

**మొయినాబాద్, సెప్టెంబర్ 20(ప్రజాక్షేత్రం):**

నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరమని మొయినాబాద్ మండల మాజీ జెడ్పీటీసీ కాలె శ్రీకాంత్ పేర్కొన్నారు. బాకారం గ్రామానికి చెందిన లబ్ధిదారుడు మాడి వీరారెడ్డికి వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా కాలె శ్రీకాంత్ మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడే పేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఎంతగానో ఆసరాగా నిలుస్తోందని, ప్రజలందరూ ఈ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## శ్రీ సౌభాగ్య సారీ వస్త్ర దుకాణం ప్రారంభించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**నాచారం, సెప్టెంబర్ 20(ప్రజాక్షేత్రం)**

రాఘవేంద్రనగర్‌లోని జాన్సన్ స్కూల్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సౌభాగ్య సారీ కలెక్షన్స్ వస్త్ర దుకాణాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల అభిరుచులకు అనుగుణంగా వివిధ రకాల చీరలు, ఫ్యాన్సీ సారీస్, నూతన డిజైన్లు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు దుకాణం మంచి ఆదరణ పొందాలని, నిర్వాహకులు వ్యాపారంలో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయి జెన్ శేఖర్, మేడల మల్లికార్జున్ గౌడ్, మారయ్య, నిర్వాహకులు వేముల సరిత, స్రవంతి, కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు, వ్యాపారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# తొలి పూజల దేవుడు వినాయకుడు.

- **మెదక్ సంగారెడ్డి ఆదిలాబాద్ భాజపా ఎమ్మెల్సీ అంజిరెడ్డి**

**శంకర్ పల్లి మున్సిపల్. సెప్టెంబర్ 20(ప్రజాక్షేత్రం):**

వినాయక నవరాత్రుల మండపాల నిర్వాహకులు మండపాల నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో పూజలు చేయాలని మెదక్ సంగారెడ్డి ఆదిలాబాద్ భాజపా ఎమ్మెల్సీ అంజిరెడ్డి పిలుపునిచ్చారు శనివారం రాత్రి శంకర్ పల్లి మున్సిపల్ క్రిస్టల్ వెంచర్ లో ప్రతిష్టించిన శ్రీ గణేష్ యూత్ వినాయక మండపాన్ని ఆయన సందర్శించి పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చత్రపతి బాలగంగాధర్ తిలక్ పుణ్యమా అంటూ ఈరోజు మనం గణేష్ నవరాత్రులను చేసుకుంటున్నామని చరిత్రను గుర్తు చేశారు. నవరాత్రులు ఎంత పవిత్రంగా పూజలు చేస్తాము అంతకంటే భక్తి శ్రద్ధలు పవిత్రంగా గణేష్ నిమజ్జనం చేయాలని ఎలాంటి చెడు ప్రశ్నలకు దగ్గర కాకుండా ఊరేగింపులు నిర్వహించుకోవాలని నీతో పలికారు మన హిందూ పండుగలు అన్ని సనాతన ధర్మాన్ని క్రమశిక్షణను భక్తిని ప్రపంచానికి చాటుతాయని నేటి యువతీ యువకులు ప్రత్యేకంగా గుర్తు చేసుకోవాలన్నారు ఈ సందర్భంగా జరిగిన అన్నప్రసాద వితరణలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి పాల్గొని ప్రసాదం స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాజపా సంగారెడ్డి సీనియర్ నాయకులు దేశ్ముఖ పాండే భాజపా సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి భాజపా ఎండోమెంట్ సెల్ ధార్మిక రంగారెడ్డి జిల్లా రూరల్ జాయింట్ కన్వీనర్ శంకర్పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షులు ఆర్ నరేష్ కుమార్ భాజపా స్టేట్ కార్యవర్గ సభ్యులు ప్రతాప్ రెడ్డి ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం మనోర్ సింగ్ మండపాల నిర్వాహకులు గణేష్ నిర్వాహకుల పేర్లు... రజినీకాంత్ సాయి ఆదిత్య సింగ్ స్వాతి రెడ్డి శ్రీకాంత్ నిఖిల్ రెడ్డి అభినవ్ అభిషేక్ రెడ్డి సాయి తేజ సింగ్ సన్నీ హర్షిత్ సాయి సోను సంధ్య అనసూయ భక్తులు కార్యకర్తలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.




## శంకర్‌పల్లి మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదం తప్పిన పెను ముప్పు

**శంకర్‌పల్లి, సెప్టెంబర్ 20(ప్రజాక్షేత్రం):**

శంకర్‌పల్లి మండల కేంద్రంలోని ఎల్వర్తి మూలమలుపు వద్ద ఆదివారం రాత్రి రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. దుర్గమ్మ ఆలయం సమీపంలో ఓ కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కారు డ్రైవర్ మద్యం మత్తులో ఉండటంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. వేగంగా వస్తున్న కారు ఒక్కసారిగా అదుపు తప్పి డివైడర్‌ను బలంగా ఢీకొంది. కారులో నలుగురు ప్రయాణికులు మరియు ఒక 5 సంవత్సరాల బాలుడు ఉన్నట్లు సమాచారం. అదృష్టవశాత్తు ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని, అందరూ సురక్షితంగా బయటపడ్డారని స్థానికులు తెలిపారు. కారు ముందు భాగం స్వల్పంగా దెబ్బతింది. స్థానికులు వెంటనే స్పందించి కారులో ఉన్న వారిని బయటకు తీశారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, నిర్లక్ష్యం ప్రాణాలకే ముప్పు అని స్థానికులు హెచ్చరిస్తున్నారు.






## ఘనంగా జర్నలిస్ట్ గండేటి రాజేష్ గౌడ్ జన్మదిన వేడుకలు

**శంకర్‌పల్లి, సెప్టెంబర్ 20(ప్రజాక్షేత్రం):**

సీనియర్ పాత్రికేయులు, శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలో పాత్రికేయ రంగంలో తనదైన ముద్ర వేసిన గండేటి రాజేష్ గౌడ్ కు మండల పత్రిక పాత్రికేయులు జన్మదిన వేడుకలను ఘనంగా జరిపి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ పరిధిలో ఆయన నివాసంలో స్థానిక వివిధ పత్రికలకు చెందిన జర్నలిస్టులు కలిసి రాజేష్ గౌడ్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం పుష్పగుచ్ఛం, జ్ఞాపికను అందజేసి కేక్ కట్ చేయించారు. అనంతరం పాత్రికేయులు మాట్లాడుతూ...గండేటి రాజేష్ గౌడ్ పాత్రికేయ రంగంలో నిజాయితీకి, నిబద్ధతకు మారుపేరు. దినపత్రిక ద్వారా ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో, బాధితుల పక్షాన నిలబడడంలో ఆయన పాత్ర ఎంతో కీలకం. సీనియర్ గా మా అందరికీ మార్గదర్శకుడిగా ఉంటూ, చిన్నా పెద్దా తేడా లేకుండా అందరినీ ఆప్యాయంగా పలకరించే మంచి మనసున్న వ్యక్తి" అని కొనియాడారు. పాత్రికేయ వృత్తిలోనే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ఆయన ముందుంటారని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. పత్రికల విలేఖరులు పాల్గొన్నారు.



## డీసీఎం, లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ

- **ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్.**

**శంకర్‌పల్లి, సెప్టెంబర్ 20(ప్రజాక్షేత్రం):**

శంకర్‌పల్లి మున్సిపల్ కేంద్రంలో డీసీఎం, లారీ అసోసియేషన్ వినాయక సేవా సమితి ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద సంతర్పణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శంకర్‌పల్లి డీసీఎం,లారీ అసోసియేషన్ మండపం వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా విఘ్నేశ్వరుడికి డీసీఎం, లారీ అసోసియేషన్ అధ్యక్షుడు గంగ్యాడ లక్ష్మయ్య, ఉపాధ్యక్షుడు ముత్తంగి రమేష్ భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. గణపతికి లడ్డూలు, పండ్లు, పూలతో అలంకరించి మంగళహారతులు పట్టారు. అనంతరం భక్తులకు మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి శంకర్‌పల్లి పట్టణం నలుమూలల నుండి భక్తులు, లారీ డ్రైవర్లు, క్లీనర్లు, వ్యాపారస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భజన సంకీర్తనలతో మార్మోగిన డీసీఎం,లారీ అసోసియేషన్ మండపం ఈ సందర్భంగా ప్రముఖ గాన గంధర్వుడు విష్ణు వర్ధన్ రెడ్డి శబరీష భక్త బృందం, శంకర్‌పల్లి ఆధ్వర్యంలో భజన సంకీర్తనలు, ఆటపాటలతో భక్తి వాతావరణం నెలకొంది. భజన పాటలతో లారీ అసోసియేషన్ ప్రాంగణం అంతా మారుమోగిపోయింది. చిన్నారులు, యువకులు గణపతి పాటలకు నృత్యాలు చేస్తూ ఉత్సవాన్ని మరింత ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చేకూర్త గోపాల్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ శ్వేత పాండురంగారెడ్డి కౌన్సిలర్ ఎర్రోల్ల ఆనంద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాశెట్టి మోహన్, మరియు డీసీఎం, లారీ అసోసియేషన్ సభ్యులు, డ్రైవర్లు, నిర్వాహకులు, శంకర్‌పల్లి మున్సిపల్ వాసులు పాల్గొన్నారు. అన్నదానానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ అసోసియేషన్ అధ్యక్షుడు గంగ్యాడ లక్ష్మయ్య కృతజ్ఞతలు తెలిపారు.



# ఉపాధ్యాయుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి.

- **ఎస్టీయూటీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గజేందర్ డిమాండ్.**
- **ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి జిల్లా అధ్యక్షుడు ముడిమడుగుల తిరుపతి**

**కొమురం భీం ఆసిఫాబాద్ సెప్టెంబర్ 20(ప్రజా-క్షేత్రం):**

ఉపాధ్యాయుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎస్టీయూటీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గజేందర్ డిమాండ్ చేశారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లోని కృష్ణవేణి పాఠశాలలో ఆదివారం ఎస్టీయూటీఎస్ 80వ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గజేందర్ మాట్లాడుతూ మెరుగైన పీఆర్సీ ప్రకటించాలని, పెండింగ్ డీఏలను విడుదల చేయాలని కోరారు. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని, డీవైడీఈవో, ఎంఈవో పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈహెచ్ఎస్ కార్డులు అమలు చేసి ఉద్యోగులు, ఉపాధ్యాయులకు వైద్యసేవలు అందుబాటులోకి తేవాలని కోరారు. వార్షికోత్సవంలో భాగంగా పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులను సన్మానించారు. జిల్లా లైబ్రరీ చైర్మన్ కె.అనిల్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయుల సంక్షేమం, విద్యారంగ అభివృద్ధికి ఎస్టియుటిఎస్ ఎనిమిది దశాబ్దాలుగా చేస్తున్న కృషిని అభినందించారు. జిల్లా అధ్యక్షుడు ముడిమడుగుల తిరుపతి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను సంఘం ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తోందన్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలకు పరిష్కారం లభించే వరకు సంఘం తరపున కృషి కొనసాగుతుందని తెలిపారు. ఉపాధ్యాయుల హక్కులు, సంక్షేమం కోసం సంఘటితంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చునార్కర్ తుకారాం, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి సబీర్ అలీ, రాష్ట్ర కార్యదర్శి శీతల్ చౌహాన్, మాణిక్‌రావు, రాజేశ్ వనమాల, ఎంఈవోలు వాసాల ప్రభాకర్, చంద్రశేఖర్, డీఎస్‌వో కటుకం మధుకర్, పీజీ హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, జిల్లా, మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్ రంజీ జట్టు కెప్టెన్‌గా సిరాజ్

- **మొదటి రెండు మ్యాచ్‌లకు సిరాజ్ సారథ్యం**
- **వైస్ కెప్టెన్‌గా ఎడమచేతి వాటం పేసర్ సీవీ మిలింద్**
- **జాతీయ జట్టు విధుల్లో సిరాజ్ ఉంటే మిలింద్ కెప్టెన్సీ**
- **15 మంది సభ్యులతో జట్టును ప్రకటించిన సీనియర్ సెలక్షన్ కమిటీ**

ప్రజాక్షేత్రం

టీమిండియా స్టార్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ సిరాజ్‌కు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) కీలక బాధ్యతలు అప్పగించింది. 202627 రంజీ ట్రోఫీ సీజన్‌లో భాగంగా మొదటి రెండు మ్యాచ్‌లకు హైదరాబాద్ జట్టుకు సిరాజ్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఈ మేరకు హెచ్‌సీఏ అధికారికంగా ప్రకటించింది. ఎడమచేతి వాటం పేసర్ సీవీ మిలింద్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించారు.

సీనియర్ సెలక్షన్ కమిటీ 15 మంది సభ్యులతో కూడిన జట్టును ఎంపిక చేసింది. ఒకవేళ జాతీయ జట్టుకు ఆడాల్సి వస్తే, సిరాజ్ అందుబాటులో లేని మ్యాచ్‌లకు మిలింద్ కెప్టెన్సీ బాధ్యతలు చేపడతాడని హెచ్‌సీఏ స్పష్టం చేసింది. జట్టులో అనుభవజ్ఞులైన బ్యాటర్లు తన్మయ్ అగర్వాల్, రాహుల్ సింగ్, వికెట్ కీపర్లు రాహుల్ రదేశ్, సాయి ప్రజ్ఞయ్ రెడ్డిలకు చోటు దక్కింది. వీరితో పాటు ఎం.అభిరత్ రెడ్డి, కె.హిమతేజ, వరుణ్ గౌడ్, తనయ్ త్యాగరాజన్, అనికేత్ రెడ్డి, సీటీఎల్ రక్షణ్ రెడ్డి, అజయ్ దేవ్‌గౌడ్, రుతిక్ యాదవ్ మెండే, సాయి వికాస్ రెడ్డి జట్టులో ఉన్నారు. రంజీ సీజన్‌లో భాగంగా హైదరాబాద్ తన తొలి మ్యాచ్‌ను అక్టోబర్ 11న త్రిపురతో ఆడనుంది. అయితే, ఈ మ్యాచ్ వేదిక ఇంకా ఖరారు కాలేదు. అనంతరం అక్టోబర్ 18 నుంచి విశాఖపట్నంలో ఆంధ్ర జట్టుతో తలపడనుంది.

ప్రస్తుతం సిరాజ్ వెస్టిండీస్‌తో జరుగుతున్న వన్డే సిరీస్‌లో భారత జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. ఈ సిరీస్ అక్టోబర్ 3న న్యూ ఛండీగఢ్‌లో ముగుస్తుంది. ఆ తర్వాత అక్టోబర్ 22 నుంచి న్యూజిలాండ్ పర్యటన ప్రారంభం కానుండటంతో, సిరాజ్ లభ్యతను బట్టి హెచ్‌సీఏ ఈ నిర్ణయం తీసుకుంది.



# ఆసియా క్రీడలు.. భారత్ ఖాతాలో తొలి పతకం

- **షూటింగ్‌లో రజతంతో భారత్ బోణీ**
- **ఎంఎంఏలో చారిత్రక పతకం ఖాయం చేసిన సుచిక**
- **ఉజ్బెకిస్తాన్‌ను చిత్తు చేసిన మహిళల హాకీ జట్టు**
- **వుషు, టెక్‌బాల్ క్రీడల్లో నిరాశ**
- **సెమీఫైనల్లో బంగ్లాదేశ్‌తో మహిళల క్రికెట్ జట్టు పోరు**

ఆసియా క్రీడల తొలిరోజే భారత్ పతకాల ఖాతా తెరిచింది. మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ టీమ్ ఈవెంట్‌లో భారత షూటర్లు రజత పతకాన్ని కైవసం చేసుకున్నారు. ఇలవేనిల్ వలరివన్, సోనమ్ మస్కర్, విదర్భా వినోద్‌లతో కూడిన బృందం చైనా తర్వాత రెండో స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ సాధించింది. ఈ టోర్నీలో భారత్‌కు ఇదే తొలి పతకం.

**ఎంఎంఏలో చరిత్ర సృష్టించిన సుచిక**

మరోవైపు, మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్ (ఎంఎంఏ)లో సుచిక సెమీఫైనల్‌కు దూసుకెళ్లి చరిత్ర సృష్టించింది. క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో విజయం సాధించడం ద్వారా ఆమె భారత్‌కు ఈ క్రీడలో తొలి పతకాన్ని ఖాయం చేసింది.

**భారత మహిళల హాకీ జట్టు భారీ విజయం**

ఇక భారత మహిళల హాకీ జట్టు తమ ఆరంభ మ్యాచ్‌లో ప్రభంజనం సృష్టించింది. పూల్ మ్యాచ్‌లో ఉజ్బెకిస్తాన్‌పై ఏకంగా 190 గోల్స్ తేడాతో ఘన విజయం సాధించి తమ ప్రచారాన్ని ఘనంగా ప్రారంభించింది.

**కొన్ని విభాగాల్లో భారత్‌కు నిరాశ**

అయితే, కొన్ని విభాగాల్లో భారత్‌కు నిరాశ ఎదురైంది. వుషులో పురుషుల చాంగ్‌క్వాన్ ఫైనల్‌లో సూరజ్ సింగ్ 11వ స్థానంతో సరిపెట్టుకోవడంతో పతకం ఆశలు గల్లంతయ్యాయి.అలాగే, టెక్‌బాల్‌లోనూ భారత్‌కు పతకాలు దక్కలేదు. మహిళల సింగిల్స్, మిక్స్‌డ్ డబుల్స్ కాంస్య పతక మ్యాచ్‌లలో భారత క్రీడాకారులు ఓటమి పాలయ్యారు. ఇప్పుడు అందరి దృష్టి మహిళల క్రికెట్ జట్టుపై ఉంది. గోల్డ్ మెడల్ మ్యాచ్‌లో స్థానం కోసం హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని జట్టు సెమీఫైనల్లో బంగ్లాదేశ్‌తో తలపడనుంది.





# కర్మాన్‌ఘాట్ హనుమద్ సన్నిధిలో మిన్నంటిన ఆధ్యాత్మిక చైతన్యం

- **లక్ష కోట్ల నామ జప భక్తి పారాయణం' అద్భుత ప్రారంభం**

**హైదరాబాద్ సెప్టెంబర్ 20(ప్రజాక్షేత్రం):**

కర్మాన్‌ఘాట్‌లోని చారిత్రాత్మక శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం సెప్టెంబర్ 19 శనివారం మహత్తర ఆధ్యాత్మిక అనుభూతికి వేదికైంది. లోక కళ్యాణార్థం, భక్తజనులలో దైవ చింతనను పెంపొందించే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన "లక్ష కోట్ల నామ జప భక్తి పారాయణం" వేడుకగా ప్రారంభమైంది. ఆలయ ప్రాంగణమంతా "ఓం నమో ఆంజనేయ స్వామియే నమః" అనే నామ స్మరణతో ప్రతిధ్వనించింది.

**నామ స్మరణతో పులకించిన భక్తజనం**

ఉదయం నుండే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక యజ్ఞంలో భాగంగా చేపట్టిన "లక్ష కోట్ల నామ జప పారాయణం"లో వేలాది మంది భక్తులు ఏకధాటిగా పాల్గొని స్వామివారి నామాన్ని స్మరించారు. హనుమంతుడు తన గుండెలో రాముడు, సీతలను చూపిస్తున్న మనోహరమైన రూపాన్ని దర్శించుకుంటూ, భక్తితో తన్మయత్వం చెందారు.

ఆధ్యాత్మిక బాటలో మోక్ష మార్గం గొప్పది. శ్రీ శ్రీ స్వామి ఓం స్వరూప్ గురూజీ, విశ్వభక్తి సేవా ప్రచారకులు,స్వచ్ఛంద, నిస్వార్థ సేవారత్న శ్రీ శ్రీ శ్రీ స్వామి ఓం స్వరూప్ గురుజీ తన దివ్య ఆశీస్సులు అందజేశారు. వారి ప్రసంగం భక్తులలో సరికొత్త ఉత్సాహాన్ని నింపింది. భక్తి మార్గమే మోక్ష మార్గం. హనుమంతుని సేవ రామ సేవ కంటే మిన్న. మనసులో నిరంతరం నామస్మరణ చేయడం ద్వారానే పరమాత్మను చేరుకోగలం. భక్తితో పాటు సమాజ ధర్మాన్ని పాటించడం, మానవ సేవ చేయడం కూడా ముఖ్యం అని ఉద్ఘాటించారు. "భక్తి మార్గం... మోక్ష మార్గం..." అనే సందేశాన్ని భక్తుల హృదయాలలో నాటారు.

**ప్రశాంతంగా సాగిన దర్శనం.. నిర్వాహకుల కృషి**

ఆలయ ఈఓ లావణ్య ప్రత్యేక అనుమతితో, అలాగే ఆలయంలోని ప్రసాద్ పూర్తి సహకారంతో ఈ దర్శన కార్యక్రమం ఎలాంటి ఆటంకాలు లేకుండా ఎంతో ప్రశాంతంగా జరిగింది. వీరికి తోడుగా సావిత్రి పట్నాల, కైలాస శ్రీధర్ కార్యక్రమ నిర్వహణలో ఎంతో సహకరించారు. ఈ సేవారత్నాల విశేష కృషి వల్ల ఈ ఆధ్యాత్మిక సంబరం భక్తులకు చిరస్మరణీయమైన అనుభూతిని అందించింది. ఆంజనేయ స్వామి అందరికీ శుభాలను కలుగజేయాలని కోరుకుంటూ, ఈ ఆధ్యాత్మిక యజ్ఞం రాబోయే రోజుల్లో కూడా కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. నామ జపంతో లభించిన ఆధ్యాత్మిక శక్తి భక్తులలో శాంతి, సంతోషాలను నింపింది.



# సాయి మందిరంలో నారాయణ సేవ గదులకు ఆర్థిక సహాయం

**అనంతగిరి సెప్టెంబర్ 20(ప్రజాక్షేత్రం):**

మండల పరిధిలోని చనుపల్లి గ్రామంలో సాయి మందిరంలోని నారాయణ సేవ గదులకు బండలకు గ్రామ వాసి మూసుకు మధుసుధన్ రెడ్డి చొరవ తో వారి ఆప్త మిత్రుడు కే నాగశేషు ఆదివారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సాయి నామస్మరణతో మనసుకు ప్రశాంతత, జీవితంలో ధైర్యం కలుగుతాయని భక్తులు విశ్వసిస్తున్నారు. సాయిబాబా బోధించిన శ్రద్ధ, సబూరి మార్గంలో నడవడం ద్వారా కష్టాలను ఓర్పుతో ఎదుర్కొనే శక్తి లభిస్తుందని వారు పేర్కొన్నారు. సాయి బోధనల్లో సత్యం, ధర్మం, ప్రేమ, శాంతి, అహింసకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది అని అన్నారు. అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడం, ఆకలితో ఉన్నవారికి అన్నదానం చేయడం, అందరినీ సమానంగా చూడడం నిజమైన సాయి భక్తికి నిదర్శనమని భక్తులు తెలిపారు. సాయి నామాన్ని స్మరిస్తూ సత్కార్యాలు చేయాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం ఆర్థిక సాయం చేసిన కే నాగశేషు ను ప్రజలు సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ కృష్ణారెడ్డి, సాయిబాబా సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# టీమిండియాతో ఇంత త్వరగా టీ20 మ్యాచ్.. జపాన్ కోచ్ ఆశ్చర్యం

- **భారత్‌తో మ్యాచ్ జరగనుందని నెల క్రితం వరకు తమకు తెలియదని చెప్పిన జపాన్ కోచ్**
- **ప్రధానుల స్థాయిలో జరిగిన చర్చల ఫలితంగానే ఈ మ్యాచ్ సాధ్యమైందని వెల్లడి**
- **ప్రపంచ ఛాంపియన్‌తో ఆడటం తమకు దక్కిన అద్భుతమైన అవకాశమని వ్యాఖ్య**
- **ఈ మ్యాచ్ ద్వారా జపాన్‌లో భవిష్యత్ తరాలకు స్ఫూర్తినివ్వడమే తమ లక్ష్యమన్న కోచ్**

ప్రజాక్షేత్రం

ప్రపంచ ఛాంపియన్ భారత్‌తో టీ20 మ్యాచ్ ఆడతామనే విషయం నెల రోజుల క్రితం వరకు తమకు కనీసం తెలియదని జపాన్ క్రికెట్ జట్టు హెడ్ కోచ్ డుగాల్ బెడింగ్‌ఫీల్డ్ ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. ఇదొక ఊహించని, అద్భుతమైన అవకాశమని అభివర్ణించాడు. ఇరు దేశాల ప్రధానుల స్థాయిలో జరిగిన ఉన్నతస్థాయి చర్చల తర్వాతే ఈ మ్యాచ్ హఠాత్తుగా ఖరారైందని బెడింగ్‌ఫీల్డ్ వెల్లడించాడు. ఈ చారిత్రక మ్యాచ్ కోసం తమ జట్టు ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తోందని తెలిపాడు.

మంగళవారం టోచిగి ప్రిఫెక్చర్‌లోని సానో అంతర్జాతీయ క్రికెట్ గ్రౌండ్‌లో సుజుకి కప్ కోసం భారత్, జపాన్ జట్ల మధ్య ఈ టీ20 మ్యాచ్ జరగనుంది. ఇప్పటికే ఈ మ్యాచ్ టికెట్లన్నీ అమ్ముడయ్యాయి. మరో రెండు రోజుల్లో ప్రారంభం కానున్న ఆసియా క్రీడలకు సన్నాహకంగా ఈ మ్యాచ్ ఉపయోగపడనుంది. ఆసియా క్రీడల్లో శ్రేయస్ అయ్యర్ నేతృత్వంలోని భారత జట్టు నేరుగా క్వార్టర్ ఫైనల్స్‌లో ఆడనుండగా, జపాన్ తన తొలి మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్థాన్‌తో తలపడనుంది.

ఐఏఎన్ఎస్ వార్తా సంస్థతో ప్రత్యేకంగా మాట్లాడుతూ బెడింగ్‌ఫీల్డ్ పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. "ఈ మ్యాచ్ గురించి విన్నప్పుడు మొదట నమ్మలేకపోయాం. ఇది వందకు వంద శాతం మాకు ఆశ్చర్యం కలిగించింది. ప్రపంచ నంబర్ వన్ జట్టుతో ఆడేందుకు ఇదొక అద్భుతమైన అవకాశం. జపాన్‌లో నివసిస్తున్న భారతీయులు కూడా ఈ మ్యాచ్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మైదానంలో గొప్ప వాతావరణం ఉంటుందని ఆశిస్తున్నాం" అని అన్నాడు.

అయితే, జట్టు సన్నద్ధతకు కొన్ని సవాళ్లు ఉన్నాయని బెడింగ్‌ఫీల్డ్ అంగీకరించాడు. "మా ఆటగాళ్లు దేశవిదేశాల్లోని వివిధ ప్రాంతాల్లో ఉంటారు. మే నెల తర్వాత మా పూర్తి జట్టు కలిసి శిక్షణ తీసుకుంది ఇప్పుడే. టెక్నాలజీ సాయంతో ఆటగాళ్లను సమన్వయం చేస్తున్నాం. మరోవైపు, వర్ష సూచన కూడా ఆందోళన కలిగిస్తోంది. అయినా, మ్యాచ్ సజావుగా సాగుతుందని ఆశిస్తున్నాం" అని తెలిపాడు.



భారత జట్టు ఫైర్‌పవర్‌ను ఎదుర్కోవడం పెద్ద సవాలని బెడింగ్‌ఫీల్డ్ పేర్కొన్నాడు. "భారత్ వంటి మేటి జట్ల ఆటగాళ్ల విధ్వంసక శక్తి ముందు కొన్నిసార్లు చిన్న జట్లు కొట్టుకుపోయే ప్రమాదం ఉంది. అయితే, ఈ ఒత్తిడిని అధిగమించి, మైదానంలో గట్టి పోటీ ఇవ్వాలని మేం లక్ష్యంగా పెట్టుకున్నాం" అని వివరించాడు.

2020లో అండర్19 ప్రపంచకప్‌లోనూ భారత జట్టుతో తలపడిన అనుభవాన్ని గుర్తుచేసుకున్నాడు. ఆనాడు యశస్వి జైస్వాల్, రవి బిష్ణోయ్ వంటి ఆటగాళ్లున్న భారత జట్టు చేతిలో తమ జట్టు ఓడిపోయిందని, అది గొప్ప అనుభవమని అన్నాడు. ఇప్పుడు సీనియర్ల స్థాయిలో మరోసారి భారత్‌తో ఆడటం ఆసక్తికరంగా ఉందని తెలిపాడు.

ఈ మ్యాచ్ ఫలితంతో సంబంధం లేకుండా, జపాన్‌లో క్రికెట్‌కు ప్రాచుర్యం కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని బెడింగ్‌ఫీల్డ్ స్పష్టం చేశాడు. "మా ప్రదర్శన ద్వారా జపాన్‌లో భవిష్యత్ తరాల క్రీడాకారులకు స్ఫూర్తినివ్వాలనుకుంటున్నాం. వేలాది మంది పిల్లలు క్రికెట్‌ను తమ క్రీడగా ఎంచుకునేలా చేయడమే మా అంతిమ లక్ష్యం" అని తెలిపాడు.

భారత్‌జపాన్ దౌత్య సంబంధాల 75 వసంతాల వేడుకలో భాగంగా ఈ మ్యాచ్ ఏర్పాటు చేశారు. సెప్టెంబరు 22న జపాన్ లోని సానో ఇంటర్నేషనల్ గ్రౌండ్ లో ఈ చారిత్రక మ్యాచ్ జరగనుంది.

# షఫాలీ శతక విధ్వంసం.. బంగ్లా బేజారు.. సూపర్ విక్టరీతో ఫైనల్‌కు భారత్

- **సెమీ ఫైనల్లో బంగ్లాదేశ్‌పై 114 పరుగుల భారీ విజయం**
- **కేవలం 49 బంతుల్లో అజేయ శతకం బాదిన షఫాలీ వర్మ**
- **భారత మహిళల జట్టు ఆసియా క్రీడల ఫైనల్‌కు అర్హత**
- **భారీ లక్ష్య ఛేదనలో 81 పరుగులకే కుప్పకూలిన బంగ్లాదేశ్**

ప్రజాక్షేత్రం



ఆసియా క్రీడల మహిళల క్రికెట్‌లో భారత జట్టు ఫైనల్‌కు దూసుకెళ్లింది. యువ ఓపెనర్ షఫాలీ వర్మ ఆకాశమే హద్దుగా చెలరేగి అద్భుత శతకంతో కదం తొక్కడంతో సెమీ ఫైనల్‌లో బంగ్లాదేశ్‌పై భారత్ 114 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది.

ఈ విజయంతో స్వర్ణ పతక పోరుకు అర్హత సాధించి, పతకాన్ని ఖాయం చేసుకుంది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించిన భారత జట్టు, బంగ్లాదేశ్‌ను చిత్తుగా ఓడించింది.ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్, ఆరంభం నుంచే దూకుడుగా ఆడింది. ఓపెనర్లు షఫాలీ వర్మ, స్మృతి మంధాన బంగ్లా బౌలర్లపై విరుచుకుపడ్డారు. కేవలం 28 బంతుల్లోనే 50 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఈ క్రమంలో మంధాన 16 బంతుల్లో 27 పరుగులు చేసి ఔటైనా, పవర్ ప్లే ముగిసేసరికి భారత్ వికెట్ నష్టానికి 72 పరుగులతో పటిష్ఠ స్థితిలో నిలిచింది.

మరోవైపు షఫాలీ తన జోరును కొనసాగించింది. కేవలం 24 బంతుల్లోనే అర్ధశతకం పూర్తి చేసుకుని బంగ్లా బౌలింగ్‌ను చీల్చి చెండాడింది. అనంతరం కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌తో జతకలిసిన షఫాలీ, మరో కీలక భాగస్వామ్యాన్ని నిర్మించింది. వీరిద్దరూ కలిసి 50 పరుగులకు పైగా జోడించి స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. ఈ క్రమంలో షఫాలీ తన విధ్వంసక ఇన్నింగ్స్‌ను కొనసాగిస్తూ కేవలం 49 బంతుల్లోనే అజేయ శతకాన్ని పూర్తి చేసుకుంది.

ఆమె ఇన్నింగ్స్‌లో 9 భారీ సిక్సర్లు, 3 ఫోర్లు ఉన్నాయి. 204.08 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసిన షఫాలీ చివరి వరకు క్రీజులో నిలిచింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ 33 బంతుల్లో 40 పరుగులతో ఆమెకు అండగా నిలవడంతో, భారత జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 195 పరుగుల భారీ స్కోరు సాధించింది.

196 పరుగుల భారీ లక్ష్య ఛేదనతో బరిలోకి దిగిన బంగ్లాదేశ్, ఆరంభం నుంచే తీవ్ర ఒత్తిడికి గురైంది. భారత బౌలర్ల కట్టుదిట్టమైన బౌలింగ్ ధాటికి క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయింది. పవర్ ప్లే ముగిసే సమయానికే 39 పరుగులకు 3 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆ తర్వాత కూడా బంగ్లా ఇన్నింగ్స్ ఏ దశలోనూ కోలుకోలేదు.

భారత బౌలర్లు విజృంభించడంతో 9 ఓవర్ల తర్వాత 49 పరుగులకే 5 వికెట్లు కోల్పోయింది. చివరకు 15.4 ఓవర్లలో కేవలం 81 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో భారత జట్టు 114 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి ఫైనల్లో అడుగుపెట్టింది. ఈ అద్భుత ప్రదర్శనతో భారత జట్టు స్వర్ణ పతకంపై కన్నేసింది.

Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at MR Publications, A-20, Vambay Colony, Upparpally, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500048. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy. Hyderabad, Telangana 501203. Editor: KPRAVEEN KUMAR. Phone number 9177920459, email id: prajakshetram1@gmail.com, https://prajakshetram.com PRGI NO. TGTEL/25/A2394